# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 24, జనవరి 2026 | 16 పేజీలు






2వ పేజీలో...

## చిరుత సంచారం..!

గొర్రెల మందపై దాడి

గొర్రెను ఎత్తుకెళ్ళినా వైనం

మరిమడ్ల అటవీ ప్రాంతంలో ఘటన

భయాందోళనలో కాపాలాదారులు

చోద్యం చూస్తున్న అటవీ అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మండలంలోని మరిమడ్ల అటవీ ప్రాంతంలో గొర్రెల మందపై చిరుత దాడి చేసింది.

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికలకు.. బ్రేక్?




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై అనిశ్చితి వాతావరణం నెలకొంది. 50 వార్డుల నుంచి 60 వార్డులుగా విభజించిన విధానంపై తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకోవడంతో ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది.

## హైకోర్టు ఆదేశాలతో కొత్త చర్చ..

## వార్డుల విభజనపై ఉత్కంఠ

2 లో..

### వార్డుల విభజనపై పిటిషన్

గోదావరిఖని చెందిన మేకల శ్రీధర్ యాదవ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు ఇటీవల కీలక మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. శాస్త్రీయ డేటా, జనాభా విశ్లేషణ లేకుండానే వార్డుల సంఖ్యను పెంచారని, ఇది చట్ట విరుద్ధమని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన హైకోర్టు, పిటిషనర్ ఇచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని



2 లో..

# కలిసికట్టుగా పని చేయాలి

గెలుపు గుర్రాలకే కౌన్సిలర్ టికెట్లు

మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించాలి

ఒకరు పై ఒకరు ఫిర్యాదులు కాదు

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

కలిసికట్టుగా పని చేసి మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందాలని నిజాం బాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పి ఎం ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జగిత్యాల జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశంలో నిజామాబాద్ పార్ల మెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ , పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నారు ఈ సందర్భంగా నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల రాయికల్ మెట్పల్లి కోరుట్ల ఈ నాలుగు మున్సిపల్ ప్రాంతాల లో అత్యధిక స్థానాలు గెలుపొంది మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. దీనికి ప్రతి ఒక్కరు కార్యకర్త స్థాయి నుండి నాయకుని వరకు కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని సూచించారు. ఒక రూపాయి ఒకరు నా వరకు వచ్చి



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



2 లో..

ప్రతిరోజు పనుల వివరాలు నమోదు చేయాలి

మార్చి 31 నాటికి ఇందిరమ్మ ఇండ్లను 100 శాతం గ్రౌండ్ చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సంబంధిత

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్?

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధిత అధికారులను ఆదేశించింది.

**7 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి**

కోర్టు ఉత్తర్వుల ప్రతిని అందుకున్న తేదీ నుంచి ఏడు రోజుల్లో పిటిషనర్ ప్రతినిధ్యంపై నిర్ణయం తీసుకోవాలని కమిషనర్ !! డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్‌లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. పిటిషనర్‌కు వాదనలు వినిపించే అవకాశం కల్పించి, వార్డుల విభజనలో ఉన్న లోపాలను పరిశీలించాలని కోర్టు సూచించింది. ఈ కేసును ఫిబ్రవరి 12, 2026కు వాయిదా వేసింది. అప్పటివరకు అధికార యంత్రాంగం తీసుకునే నిర్ణయాలపై ఉత్కంఠ కొనసాగనుంది.

**ఎన్నికల ప్రక్రియపై ప్రభావం?**

ప్రస్తుతం హైకోర్టు ఎన్నికలను నిలిపివేయాలని స్పష్టమైన స్టే ఇవ్వకపోయినా, వార్డుల విభజనపై స్పష్టత లేకపోవడంతో ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం చూపే అవకాశముందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వార్డుల పునర్విభజనలో మార్పులు చేయాల్సి వస్తే ఓటర్ల జాబితా, రిజర్వేషన్, సీట్ల కేటాయింపులన్నీ తిరిగి సవరించాల్సి ఉంటుంది. దీంతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావచ్చని అంచనా వేస్తున్నారు.

**రాజకీయ పార్టీల్లో కదలిక**

రామగుండం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక, వ్యూహాలపై కసరత్తు చేస్తున్నాయి. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలు వాయిదా పడితే రాజకీయ వ్యూహాలన్నీ మారే అవకాశం ఉంది. ముఖ్యంగా అధికార పార్టీ, ప్రతిపక్షాలు వార్డుల పునర్విభజన అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చే ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

**ప్రజల్లో గందరగోళం**

వార్డుల సంఖ్య పెంపుతో స్థానిక ప్రజల్లో కూడా గందరగోళం నెలకొంది. ఏ వార్డు ఏ ప్రాంతంలోకి వస్తుందన్న స్పష్టత లేకపోవడంతో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు ఆదేశాలతో ఈ అంశం మరింత హాట్ టాపిక్‌గా మారింది.

**ముందు ఏముంది?**

ఫిబ్రవరి 12న జరగనున్న తదుపరి విచారణలో కోర్టు మరింత స్పష్టమైన ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉంది. అప్పటివరకు అధికారులు తీసుకునే నిర్ణయాలు, వార్డుల విభజనపై తుది స్పష్టత ఎన్నికల భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి. అంతవరకు "రామగుండం కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్?" అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో కొనసాగుతూనే ఉంది.

# కలిసికట్టుగా పని చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫిర్యాదులు చేయకుండా ఎవరి స్థాయిలో వారు వార్డులలో పార్టీ బలోపేతానికి కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేస్తుందో ప్రతి ఒక్కరికి తెలుపుతూ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలిసేలా ప్రచారాలు చేయాలని పేర్కొన్నారు అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాబోతుందని అందులో పోటీ చేయడానికి ఎవరు ముందుకు రారని అధినాయకులు త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు ఈ మున్సిపల్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కష్టపడి విజయం సొంతం అవుతుందని దానికి ప్రతి ఒక్కరికి వస్తే పాటు కేంద్ర ప్రభుత్వము ప్రజలు అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి వివరించి పోటీ చేసే కౌన్సిలర్ల అభ్యర్థులకు అనుకూలంగా ఓట్లు వచ్చే విధంగా ప్రచారాలు చేసి వారు గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు , మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి, ధర్మపురి మున్సిపల్ ఇంచార్జ్ బల్మూరు వనిత, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, వడ్డేపల్లి శ్రీనివాస్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ రావు, డాక్టర్ రఘు, కన్నం అంజన్న, పిల్లి శ్రీనివాస్ మరియు జిల్లా మండల పదాధికారులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ మరియు రూరల్ ప్రాంతాల్లో కలిపి మొత్తం జిల్లాలో 11079 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని, మార్చి 31 నాటికి ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో



సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, హౌసింగ్ పిడి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడివోలు, క్లస్టర్ ఇంచార్జి లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత సంచారం..!

**(మొదటి పేజీ తరువాయి..)**



గ్రామానికి చెందిన బైరి దేవయ్య అనే గొర్రెల కాపాలదారులు తన గొర్రెల మందను అటవీ ప్రాంతంలోని గుడియాల వద్ద రోజు మాదిరిగానే మేతకు తోలుకెళ్లాడు. ఈక్రమంలో గొర్రెల మంద మేతమేస్తున్న తరుణంలో చిరుత పులి ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేసిందని చెప్పారు. కేకలు వేయడంతో మందలో నుండి ఒక గొర్రెను లాక్కెళ్లినట్లు తెలిపారు. వెంటనే అక్కడి నుండి ఇంటి వైపు వచ్చినట్లు పేర్కొన్నారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే అటవీ ప్రాంతం వైపు మేత కోసం వెళ్లవద్దని చెపుతున్నరే తప్ప, జరిగిన నష్టానికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నష్టపరిహారం అందిచమని చెపు తున్నారని వాపో యారు. అంతే కాకుండా ఇప్పటికే పలుమార్లు చిరుత పులి గొర్రెల మందపై వరుస దాడులు చేసిన అధికారులు పట్టించుకోలేదని చెపుతున్నారు. చిరుత దాడి నుండి రక్షించడంతో పాటు తగిన నష్టపరిహారం అందించాలని కాపాలదారులు కోరుతున్నారు.



# గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను జిల్లాశాఖ అధ్యక్షులు మహ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా శాఖకు జూలై-2023 నుండి ఫిఆర్‌సి ఫిట్‌మెంట్ 50శాతం వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా కేంద్రాల్లో హెచ్‌ఆర్‌ఏ పెంచాలని జిల్లా అసోసియేషన్‌కు శాశ్వత స్థలాన్ని కేటాయించాలని, జిల్లాలోని అధికారులు వినియోగిస్తున్న అద్దె భవనాలకు బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు శక్తివంచన లేకుండా పనిచేసి జిల్లాను అగ్రస్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొప్పు ప్రసాద్, శ్రీనివాస్, రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, హరిప్రసాద్, వీరన్న, కిరణ్‌కుమార్, నరేష్, సోమ్లు, వెంకట్‌రెడ్డి, ప్రియదర్శిని, తిరుపతిరెడ్డి, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## కలెక్టర్ స్నేహ శబరిష్

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కంటి మీద కునుకు లేకుండా పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్నా

అందమైన సిటీగా పెద్దపల్లిని అభివద్ధి చేస్తా..

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

రూ.17.86 కోట్లతో పలు అభివద్ధి పనులకు శ్రీకారం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కంటి మీద కునుకు లేకుండా పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 4వ వార్డులో రూ.72.04 లక్షలతో, 5వ వార్డులో రూ.3.85 కోట్లు, 6వ వార్డులో రూ.2.03కోట్లు, 12వ వార్డులో రూ.1.55 కోట్లు, 19వ వార్డులో రూ.1.88 కోట్లు, 20వ వార్డులో రూ.1.23 కోట్లు, 25వ వార్డులో రూ.1.04 కోట్లు, 26వ వార్డులో రూ.46.60 లక్షలు, 27వ వార్డులో రూ.99.68 లక్షలు, 30వ వార్డులో రూ.1.56 కోట్లు, 34వ వార్డులో రూ.2 కోట్లు, 35వ వార్డులో రూ.53.32 లక్షల నిధులతో చేపట్టిన అభివద్ధి పనులను ఎమ్మెల్యే విజయ రమణా రావు శుక్రవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందమైన సిటీగా పెద్దపల్లిని అభివద్ధి చేస్తానని అన్నారు. అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడీఎఫ్) నిధులు రూ.63 కోట్లు పెద్దపల్లి పట్టణంలో వివిధ అభివద్ధి పనులకు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో బస్సు డిపోలు ఉన్నప్పటికీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో లేదని, ప్రజల చిరకాల వాంఛ అయిన బస్సు డిపో ఏర్పాటు వల్ల రాష్ట్రంలో జిల్లాకు గుర్తింపు తెచ్చామని చెప్పారు. గత ప్రభుత్వంలో బస్సు డిపో ఏర్పాటుకు ఎలాంటి ప్రయత్నాలు గానీ, పట్టణంలో మౌలిక సదుపాయాలు కానీ చేపట్టిన దాఖలాలు లేవని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివద్ధి జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అని గుర్తు చేశారు. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పెద్దపల్లి పట్టణ అభివద్ధిని, ప్రతి సమస్యను తాను ప్రత్యక్షంగా చూస్తూ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల కోసం ఒకవైపు అభివద్ధి, ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తమను గుర్తించాలని ఆయన మున్సిపల్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు, పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తీర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మండల సత్యనారాయణ రెడ్డి, గుజ్జుల కుమార్ తదితరులున్నారు.

## చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్

వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి తెలిపారు. శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎసిపి మడత రమేష్, మంథని సిఐ రాజు గౌడ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన కామ్రే ప్రణయ్, షేక్ షఫీయుద్దీన్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను నుండి 41 గ్రాముల బంగారం చైన్లు, రెండు బైకులు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కి తరలించడం జరిగిందని చెప్పారు. ఇద్దరు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కలిసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగిరి ఎస్ఐలు టి. శ్రీనివాస్, దివ్య, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, సిబ్బంది జి.ఓదెలు, బి.రాజ్ కుమార్, డి.రమేష్‌లను డిసిపి అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామాలలో సర్పంచ్‌లు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన సర్పంచ్ లు 5 రోజుల పాటు అందించిన శిక్షణలోని అంశాలను దష్టిలో పెట్టుకుని రాబోయే ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో సుపరిపాలన అందించాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, భారీ నిధులతో అభివద్ధి పనులు చేపట్టడం మాత్రమే సర్పంచ్ కర్తవ్యం కాదని, గ్రామ పరిపాలన సరిగ్గా ఉండేలా సర్పంచ్ నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు సరిగ్గా వెలిగేలా చూడటంపై ప్రత్యేక దష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి గ్రామ అభివద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం దొంగలను పట్టుకున్న జగిత్యాల రైతులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల శివారు ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా రైతులను వేధిస్తున్న వరి ధాన్యం, మోటార్ వైర్ల దొంగతనాలఉదంతం కలకలం రేపుతోంది. హస్నాబాద్ , చలిగల్ గ్రామాల సరిహద్దులో, డీమార్ట్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ పక్కన ఉన్న షెడ్డులో దాదాపు ఆరు క్వింటాళ్ల వరి ధాన్యాన్ని దొంగిలిస్తుండగా రైతులు కాపు కాసి దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. పట్టుబడ్డ నిందితుల వద్ద సుమారు50 వ్యవసాయ బావి మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్ లభించింది. చలిగల్, హస్నాబాద్, ఉప్పర్ పేట ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా 50 నుండి 100 మోటార్లు చోరీకి గురయ్యాయి. ఒక్కో మోటార్ విలువ సుమారు ముప్పై వేల వరకు ఉంటుందని, కేవలం మూడు వేల లాభం కోసం దొంగలు తమకు లక్షల్లో నష్టం కలిగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొంగతనాలకు సంబంధించి రైతులు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఎన్‌టీపీసీ రామగుండంలో రోడ్డు భద్రత అవగాహన శిబిరం



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి అనుగుణంగా ఎన్‌టీపీసీ రామగుండం టౌన్‌షిప్‌లో రోడ్డు భద్రతపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. శుక్ర వారం కాకతీయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయ సహకారంతో ఏర్పాటు చేశారు. ఏసీపీ, పోలీస్ కమిషనర్‌తో పాటు ఎన్‌టీపీసీ ఏడీ (ఆర్‌టీ) చందన్ కుమార్ సమంతా ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్–సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ ప్రాధాన్యతను వివరించారు. ఎన్‌టీపీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, టౌన్‌షిప్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్లేట్ హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**వసంత పంచమిని పురస్కరించుకొని జగిత్యాలలో పలు పాఠశాలల్లో వేడుకలను యాజమాన్యాలు ఘనంగా జరిపారు. జగిత్యాల పట్టణంలోని స్లేట్ హైస్కూల్లో సరస్వతీమాత చిత్రపటాన్ని అందంగా పూలమాలలతో అలంకరించి భక్తి శ్రద్ధాలతో పాఠశాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీమాత ముందు విద్యార్థుల పుస్తకాలు, పెన్నులు ఉంచిన విద్యార్థులు పూజలు చేసి చదువులో ముందుడేలా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల యాజమాన్యం రాజ్యలక్ష్మి, తిరుపతి, జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## మంథని లో వైష్ణవి టెక్స్ టైల్స్ షాపుపై జిఎస్టి అధికారుల దాడులు

–రూ .50 వేలు జరిమానా

మంథని ప్రభాతవార్త;



మంథని పట్టణంలోని శ్రీ వైష్ణవి టెక్స్ టైల్స్ అండ్ కిడ్స్ వేర్ షాపు పై శుక్రవారం జిఎస్టి అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. షాపులోని ఫైల్స్, కంప్యూటర్ రికార్డులను, సీపీయు ను స్వాధీనం చేసుకుని తమ కార్యాలయానికి తరలించారు. జీఎస్టీ నెంబర్ ను ఎక్కడ ప్రదర్శించకపోవడంతో రూ.50 వేల రూపాయల జరినామా విధించారు. జీఎస్టీ అధికారుల ఆదేశాల మేరకు తాము ఈ దాడులను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడులలో డిప్యూటీ కమిషనర్ గోవర్ధన్, ట్యాక్స్ ఆఫీసర్ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు. మంథని పట్టణంలో జిఎస్టి అధికారులు బట్టలు పైన దాడులు ఒకసారిగా అందరూ ఉలికి పడ్డారు.

## వాహనం ఢీకొని యువకుడు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త ;

మంథని మండలంలోని సిరిపురం సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గద్దలపల్లి(ధర్మారం) గ్రామానికి చెందిన రాయినేని దేవేందర్(30)అనే యువకుడు మృతి చెందాడు. గద్దలపల్లి గ్రామానికి చెందిన దేవేందర్ అత్తగారింట్లో జరిగిన కార్యక్రమాలు పాల్గొని తిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనం పై వస్తుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో దేవేందర్ కు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స కోసం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా దేవేందర్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ఇద్దరుపిల్లలు, ఉన్నారు. మంథని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగ్గురి మరణానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శి క్ష

**ప్రభాతవార్త, వేములవాడ రూరల్:** అతివేగంగా, నిరక్ష ్యంగా నడుపుతూ ముగ్గురి మరణానికి కారణమైన బస్ డ్రైవర్ వరకోలు ఐలయ్యకు కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఈ మేరకు శుక్రవారం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయ్ తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు. నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన ఈడ్ల కొమురయ్య మేన కోడలు ,అతని మేనకోడలు భర్త, మెనకోడలు బావ కొడుకు కొమురయ్యతో కలిసి ఇంట్లో శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో వారి స్వగ్రామమైన గౌరవరం వెళ్తుండగా వేములవాడ మండలం ఫజుల్ నగర్ గ్రామ శివారులో వేములవాడ బస్ డిపో కి చెందిన బస్ డ్రైవర్ అతివేగంగా, నిరక్ష్యంగా నడపడంతో వాహనాన్ని ఢీకొట్టడంతో ముగ్గురు మరణించారు. ఈ మేరకు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో కొమురయ్య పిర్యాదు చేయడంతో అప్పటి ఎస్.ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి నిందుతుణ్ణి రిమాండ్ కి తరలించారు. అనంతరం అప్పటి వేములవాడ రూరల్ సి.ఐ మాధవి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఏంఎస్.ఐ శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సాక్షులను ప్రవేశపెట్టగా ప్యాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాదించారు. కేసు పూర్వాపలాలను పరిశీలించిన మేజిస్ట్రేట్ జ్యోతిర్మయ్ నిందుతుడైన వరకోలు ఐలయ్యకు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, తో పాటుగా రూ. 10,000 జరిమాన విధించనట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.

## యువతి అదృశ్యం, కేసు నమోదు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



జూలపల్లి మండలంలోని వర్కాపూర్ గ్రామానికి చెందిన యువతి జెట్టి అనూష 23 గత ఐదు సంవత్సరాలుగా పూసాల గ్రామంలో ఉంటుంది. యువతికి గత ఆరు ఏళ్లుగా మతిస్థిమితం సరిగ్గా ఉండట్లేదనీ గురువారం నాడు రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదన్నారు. యువతి తల్లి జెట్టి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వివరాలు ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్లకు సనాచారం అందించాలని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.




# నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం

### విద్య, వైద్యం, ఆర్థిక సహకారమే లక్ష్యం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ సమాజంలో విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వడమే ఈ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలు, స్కాలర్‌షిప్‌ల రూపంలో



సహాయం అందించడంతో పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య పరంగా అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య ఖర్చులు, మందులు, చికిత్సల కోసం సహాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళిక ఉందని తెలిపారు. సమాజంలోని ప్రతి అవసరమున్న వ్యక్తికి నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, నరేందర్ రెడ్డి, సుఖేందర్, బొడ్ల రమేష్, తిప్పిరి గంగాధర్,తిప్పిరి సుమ, వినిత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ 129వ జయంతి వేడుకలు

**కథలాపూర్ ప్రభాతవార్త**



భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి, పరాక్రమ దివస్ వేడుకలను శ్రీరాం యూత్ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సిరికొండ గ్రామంలో నిర్వహించారు. సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ నేతాజీ జన్మదినం 23న ప్రతి సంవత్సరం ఖిపరాక్రమ దివస్‌ఖిగా జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారత దేశాన్ని ఆంగ్లేయుల దాస్యశృంఖలాల నుండి విముక్తం చేయడానికి. అవిశ్రాంతంగా తన జీవితాంతం పోరాడిన సమరయోధుడన్నారు. ఖిజైహింద్‌ఖి అని దేశభక్తుల గుండెల్లో దేశభక్తిని నింపిన ధీరశాలియన్నారు. ఖినాకు రక్తం ఇవ్వండి..నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానని ,చీకటి వెనుక వచ్చే ఉదయం కోసం వేసి చూడమన్న ఆయన సూక్తులను , వారిని స్ఫూర్తిగా తీసుకుని యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిట్యాకి మల్లయ్య, వార్డు సభ్యుడు ముంజ వెంకటేష్,నీలి శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్,నాంపల్లి శ్రీధర్,గుండేటి రాజేష్,నీలి శ్రీధర్, ప్రసాద్,రాధారపు లక్ష్మీ ్మ నారాయణ, ముంజ అంజాగౌడ్,కాసోజి ప్రతాప్,పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**కథలాపూర్, ప్రభాతవార్త :**

కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠ్యాంశాల్లోని సిలబస్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారితో పాఠాలు చదివించి వారి భోదన స్థితి గతులను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో, ఇతర నైపుణ్యాల్లో కూడా రాణించాలని సూచించారు. 26వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో పాటు స్వయంగా పాల్గొని వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి కె. రాము, మండల తహసిల్దార్, ఎంఈఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

**కోరుట్ల/మల్లాపూర్, ప్రభాతవార్త :**



శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల కరపత్రాలను శుక్రవారం కోరుట్ల పట్టణంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ఆవిష్కరించారు. కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 30న జరిగే శ్రీ లక్షి ్మ నృసింహస్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 30 నుంచి వచ్చే నెల 1 వరకు ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు పేట గ్రామ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు బైన ప్రశాంత్, పెనుకుల అశోక్, నాయకులు రుద్ర శ్రీనివాస్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పెండెం గణేష్, ధనుంజయ్, మాడలేని నరేష్, పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వ ఆలోచనలకు మరింత బలం

**భీమారం / మేడిపల్లి, ప్రభాతవార్త :**



వేములవాడలో తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో నిర్వహించిన సమావేశం గల్ఫ్ కార్మికుల సమస్యలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టంగా చూపింది. ఉపాధి కోసం వేల కిలోమీటర్ల దూరం వెళ్లే గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కుటుంబాల ఆర్థికసామాజిక భద్రత వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించిన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు సానుకూల చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యవసర సమయాల్లో సహాయం, న్యాయ పరిరక్షణ, ఉపాధి భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలతో పాటు ఇంకా చేయాల్సిన పని ఎక్కువగా ఉందన్నారు.

## ఆటో డ్రైవర్ రక్తదానం

**భీమారం, ప్రభాతవార్త :**



కథలాపూర్ మండలం తక్కలపెల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరమవడంతో కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు భీమారం మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్ వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవతా సేవలో ఆదర్శంగా నిలిచారు.సమయానికి రక్తం అందడంతో మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ముద్రకోల నరేష్‌ను బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. ఇలాంటి సేవాభావం సమాజానికి మార్గదర్శకమని ప్రశంసించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో వసంత పంచమి, అక్షరాభ్యాసాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని కొండాపూర్, కట్లకుంట, తొంబర్ రావుపేట్, దమ్మన్నపేట, మాచాపూర్, కాచారం విలయతబాద్ గ్రామాల్లో ని అంగన్వాడీ కేంద్రాల్లో వసంత పంచమి వేడుకలు, అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపెర్వైజర్ షైని మాట్లాడుతూ లక్షి ్మ కొందరిదీ కానీ సరస్వతి అందరిదన్నారు. అంగన్వాడీలు అనుమల్ల విజయలక్షి ్మ, భాగ్య, రేఖలతో పాటు సర్పంచ్ సంజన శ్రీనుగౌడ్, ఉపసర్పంచ్ లక్షి ్మశంకర్, వార్డు సభ్యులు, మమత, ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు మల్హార్ రావు మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా కృషి చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న 5 డిఏలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి ని వర్తింపజేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా నుండి తపస్ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన వొద్నాల రాజశేఖర్ కు మండల శాఖ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా బాధ్యులు లింగారెడ్డి, రాజేందర్, అశోక్, జయశ్రీ, మండల అధ్యక్షులు కొప్పు మునీందర్, ప్రధాన కార్యదర్శి న్యాలం వెంకటేష్, సతీష్, విజయ కుమారి, రోజా రాణి, రూపవతి, సునీల్ రావు, రవీందర్ , శ్రీనివాస్, శ్రీధర్ నరేంద్రలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




కస్తూరి భా గాంధీ కల్లూరు పాఠశాలలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, జిల్లా విద్యాదికారి కె.రాము,తహశీల్దార్ కృష్ణ చైతన్య పాల్గొని విద్యార్థులకు ఎలక్షన్స్ లో ఓటరు యొక్క పాత్ర, మంచి నాయకున్ని ఏ విధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలా ఎన్నుకోవాలో నేటి బాలలే రేపటి పౌరులు కావున విద్యార్థులు, ఓటింగ్ సరళిని అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన డ్రాయింగ్, పెయింటింగ్,వ్యాసరచన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. మండల విద్యాధికారి గంగుల నరేశం, జిల్లా సెక్టోరియల్ అధికారి చంద్ర శేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రజిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడిపల్లి బోడగుట్టపై చెన్నకేశవస్వామి బ్రహోత్సవాలకు వైభవ ఆరంభం

బ్రహోత్సవాల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** పాలకుర్తి మండల పరిధిలోని గుడిపల్లి బోడగుట్టపై వెలసిన భూగర్భదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహోత్సవాల తొలి రోజు సందర్భంగా భూగర్భదేవి సమేత చెన్నకేశవ స్వామి, అభయాంజనేయస్వామికి నవకలశ స్నపనం, ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ–ప్రసాదాలు స్వీకరించారు.బ్రహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో



కిటకిట లాడింది. వేదమంత్రాలు, హారతుల నాదాలతో గుడిపల్లి బోడగుట్ట ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్ర మంలో గుడిపల్లి సర్పంచ్ కాసర శ్రీనిధి – కరణాకర్ రెడ్డి దంప తులు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, భక్త బృందం పాల్గొన్నారు. గుడిపల్లి, జయారాం గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహోత్స వాలకు ఘనత చేకూర్చారు. భక్తుల ఆకాంక్షలు నెరవేర్చాలని ప్రార్థఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

## అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

40 గొర్రెలు స్వాధీనం వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేశ్వర్లు



**చందుర్తి ప్రభాతవార్త:** గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు, గంభిరావుపేటకు చెందిన బుర్రబోయిన కుంటయ్య, లంబ తిరుపతి, ఎక్కలదేవి పర్వతాలు అనే వారు వారు గొర్రెలను మర్రిగడ్డ గ్రామా శివార్లో మంద పెట్టుకొనగా 15 రోజుల క్రితం దొంగలు వారి మందాల నుండి 20 గొర్రెలను దొంగిలించినారని చందుర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్ల సూచనలు ప్రకారం ఎస్.ఐ రమేష్, పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు, నమ్మదగిన సమాచారం ఆధారంగా నిందితులైన కోట పోచయ్య గోల్లేని కుమార్ అనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గత కొన్ని రోజుల నుండి, సులువుగా డబ్బులు సంపాదించాలి ఉద్దేశ్యంతో, గొర్రెల ను కార్, ట్రాలీ ఆటోలో దొంగతనం చేస్తున్నామని తెలుపగా, ఇట్టి నింధితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 40 గొర్రెలను స్వాదినం చేసుకొని, నిందితులను శుక్రవారం రిమండ్ కు తరలించారు, దొంగతనంతో సంబంధం ఉన్న మరికొంత మంది నిందితులు పరారిలో ఉన్నారని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందుతులపై తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గొర్రెల దొంగతనం కేసులో నిందితులుగా ఉన్నారన్నారు, ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన ,ఎస్,ఐ రమేష్ కానిస్టేబుల్ రవి, ప్రమోద్, మనోహర్ లను సీఐ అభినందించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని కొలనూరు సుద్దాల గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొలను రులోని మార్గదర్శి విద్యానికేతను, సుద్దాల లోని శ్రీ ఋషి వాణి విద్యా నికేతన్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంపంచమిని పురస్కరించుకొని పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్లు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతిదేవి ఆశీస్సులు ఎల్లవేళలా విద్యార్థులపై ఉండాలని, సరస్వతిదేవి ఆశీస్సులతోభవిష్యత్తులో విద్యార్థులు విద్యావంతులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లు చిరంజీవి, స్వామి దాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**రామగిరి, ప్రభాతవార్త:**

సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డాక్టర్ ఈ.రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీ ఐరేని ఉదయ్ కుమార్, ఎఎల్‌పి ఫిట్ సెక్రటరీ శంకర్ దయాళ్ శర్మ పాల్గొన్నారు.

## గెలవలేని చోట ఓడించే ఓటు బ్యాంకు పద్మశాలీల సొంతం

పద్మశాలీలకు మరింతగా రాజకీయ అవకాశాలు కల్పించాలి

**-రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గెలవలేని చోట ఓడించే ఓటు బ్యాంకు పద్మశాలీల సొంతమని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్థపు మురళీ అన్నారు. పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన దాసరి ఉషా నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికల్లో చాలాచోట్ల పద్మశాలీలు సత్తాచాటారని, తెలంగాణాలో 15లక్షలు గల తమ సామాజిక వర్గానికి టికెట్లు టాయించాలని కోరారు. వార్డుసభ్యులు, కౌన్సిలర్లు, కార్పోరేట్ టికెట్లతో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్ పదవుల్లో తమవారికి చోటు కల్పించాలన్నారు. జనాభా ప్రకారం పద్మశాలీ బిడ్డలకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, అఖిలభారత పద్మశాలి మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతల, అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు, అఖిలభారత జనరల్ సెక్రెటరీ వనం విశ్వనాథ్, బత్తుల రమేష్, కొండి సతీష్, గాజుల రమేష్, మూర్తి, బూర్ల దనంజయ, ఆడెపు సుధాకర్, మిట్టపల్లి శ్రీనివాస్, కన్నం రవీందర్, మిట్టపల్లి శ్రీహరి, బూర్ల లక్ష్మి నారాయణ, గోలి శ్రీనివాస్ తదుతరులు పాల్గొన్నారు.

## యువతకు ఐకాన్‌గా నిలుస్తున్న ఎపి మంత్రి నారా లోకేష్

టిడిపి మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి

ఘనంగా నారా లోష్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఎపి ఐటి శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోష్ యువతకు ఐకాన్‌గా నిలుస్తున్నారని టిడిపి మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు. పెద్దపల్లి జిల్లా ంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్ కట్ చేసి మంత్రి నారా లోష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెఇపారు. అనంతరం ఆయన అక్కపాక తిరుపతి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు మనుమడిగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడిగా, నందమూరి బాలకష్ణ మేనల్లుడిగా రాజకీయాల్లోకి వచ్చిన లోష్ తనదైన పని తీరుతో ఎన్నో అభివద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని కొనియాడారు. ఎన్టీఆర్ ట్రస్ట్!! ద్వారా జీ నుంచి పీజీ వరకు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్ పర్యవేక్షకునిగా ఆయన అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం తపించే లోష్ వలం 100 రూపాయల సభ్యత్వంతో 5 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించి వేలాది కార్యకర్తల కుటుంబాలకు కొండంత భరోసా ఇస్తున్నారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కోల కిషన్ రావు, పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి, పెరిక శ్రీనివాస్, బొంరు సతీష్, భూమయ్య తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



జాతీయ ఓటర్ దినోత్సవం శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. మండల కేంద్రంలోని కేజీ టు పీజీ కళాశాల ఆవరణలో ఓటర్ దినోత్సవం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ మారుతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటు హక్కుతో దేశంలోని ప్రజల భవిష్యతే మారుతుందని ఓటు హక్కుకు ఉన్న నైపుణ్యత విలువను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడినట్లు తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం పురస్కరించుకొని సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ ఐ సత్యం, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపక బృందం ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, ఆదివిష్ణ, వాణి, బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, దీపిక, భార్గవి, రవీందర్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా డిజె స్టెటింగ్ ఆపరేషన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 సంవత్సరాల మహిళకు ఎడమవైపు మూత్రనాళంలో రాయి అడ్డుపడడం వలన ఎడమవైపు మూత్రపిండం వాపు, చీము వచ్చినది సదరు రోగి ఒక సామాజిక కార్యకర్త ద్వారా పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌ని సంప్రదించడం జరిగింది. రోగి చికిత్సకు అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్షలు నిర్వహించి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విష్ణు చంద్రిక,యూరాలజిస్ట్ డాక్టర్ నిశాంత్ ఆధ్వర్యంలో గురువవారం సాయంత్రం మూత్రపిండంలో ఏర్పడిన చీము వాపు ఇన్ఫెక్షన్ తగ్గడానికి అత్యవసర పరిస్థితుల్లో రోగికి డిజె స్టెంటింగ్ ఆపరేషన్ చేయడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఎమ్మెల్యే సహాయ సహకారాలతో యూరాలజీ వైద్య సేవలు ప్రారంభించమని రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జయంతే కానీ వర్ధంతి లేని వీరుడు నేతాజీ

**-ఐటిఐ కళాశాలలో ఘనంగా నేతాజీ జయంతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



జయంతే కానీ వర్ధంతి లేని వీరుడు, స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు వక్తలు అన్నారు. మై భారత్, సుభాష్ చంద్రబోస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా పరాక్రమ్ దివాస్ పురస్కరించుకొని కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐటిఐ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏటీసీ మాస్టర్, ట్రైనర్ శివ కుమార్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేతాజీ జయంతిఅధికారికంగా పరాక్రమ్ దివస్ లేదా పరాక్రమ్ దివస్ అని పిలుస్తారని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఓ ప్రత్యేక పాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, యువజన సంఘాల నాయకులు మహేష్, రాహుల్, సాయికుమార్, రాకేష్ తదితరులున్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా వెంకటస్వామి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



సీనియర్ కాంగ్రెస్ నాయకులు,న్యాయవాది కోటగిరి వెంకటస్వామిని మెటుపల్లి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం జివో న్నె 774 ద్వారా ఉత్తర్వులు జారీ చేయగా..ఉత్తర్వుల నియామక పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ మోహన్ కు శుక్రవారం జాయినింగ్ రిపోర్ట్ అందించి బాధ్యతలు స్వీకరించారు.తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం లకు వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు.కాగా 3 సంవత్సరాలు స్టాండింగ్ కౌన్సిల్ గా వెంకటస్వామి కొనసాగనున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ రజాక్,లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ నల్ల రాజేందర్, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య,ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కోటగిరి చైతన్య,రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నియోగించుకుంటాం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం బూతు లెవల్ అధికారుల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రజల చేత ఎన్నుకోబడే ప్రతినిధుల కోసం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్,ఉప సర్పంచ్ వంగ పోతయ్య, పంచాయతీ కార్యదర్శి మోబిన్, బూతు లెవల్ ఆఫీసర్లు శతగోప శ్రీనివాస్,ఆమెటి శ్రీలత,దాసరి లక్ష్మి,సుద్దాల కృష్ణవేణి, హనుమాన్ల అభిలాష్,వాకిటి ఆనందరెడ్డి,పల్లికొండ శ్రీనివాస్,సామర్ల శ్రీధర్,వాకిటి చిన్నారెడ్డి,బూస జీవన్, గడ్డం భూమారెడ్డితో పాటు పలువురు పాల్గొనారు.

## ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంగెం దేవారం అధ్యక్షత శుక్రవారం నిర్వహించగా..తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశానికి మంచి స్పందన ఏర్పడింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరాం మాట్లాడుతూ....ఈ సమావేశానికి హాజరైన పలువురు తల్లిదండ్రులు తమ విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, ప్రవర్తన సంబంధించిన వివరాలను తరగతి ఉపన్యాసకులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించడం విద్యార్థుల పురోగతిని చర్చించడానికి, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య వారధిలా పనిచేస్తుందని సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాలకు హాజరైనప్పుడు విద్యార్థుల పురోగతిని గుర్తించి, భవిష్యత్తులో వారి ఉన్నత విద్య కోసం సరి అగు ప్రణాళికలను రూపొందించడంలో సహాయ పడతాయని సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ సంగెం దేవారం తల్లిదండ్రుల ఉద్దేశించి వివరించారు. సమావేశానంతరం కళాశాల విద్యార్థులకు ఈనాడు పత్రిక యాజమాన్యం నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను వడ్లకొండ సుదర్శన్ అందజేశారు. ఈ సమావేశంలో కళాశాలలోని ఉపన్యాసకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాలలోని సీనియర్ ఉపన్యాసకులు చిలకమారి శ్రీనివాస్ హాజరైన తల్లిదండ్రులకు వీడ్కోలు పలకడంతో సమావేశం ముగించారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఆలయ వార్షికోత్సవాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకాలు,అలంకరణ అనంతరం ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు,అర్చనలు చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మెటుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబును మండల ఆర్యవైశ్య సంఘం తరఫున సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్,ప్రధాన కార్యదర్శి చింత శశిధర్,కంటాల రాజన్న, శివరామ కిషన్, యాగల్ల వెంకటేశ్వర్,పుల్లూరి నవీన్ కుమార్, మైలారపు నరేష్,గాది శ్రీనివాస్,ఎల్మి రవి,కంటాల మనోహర్, కోట కిరణ్ కుమార్,చిటిమెల్లి ఎర్ర శ్రీనివాస్, నూనె అంజనేయులు, కొండ్ర మహేందర్,సంగ్యం శ్రీనివాస్, గాదే విజయప్రసాద్, పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:



వసంత పంచమి పురస్కరించుకొని స్థానిక చైతన్య నగర్ లో గల సరస్వతి మాత విగ్రహానికి శుక్రవారం పట్టణ అవోపా ఆధ్వర్యంలో సరస్వతి మాత విగ్రహానికి ఆవోపా మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బండారి సదాశివకుమార్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి హాజరయి మాట్లాడుతూ.. వసంత పంచమి ఉత్సవాల్లో సరస్వతీ దేవి ఆరాధన విశేషంగా జరుగుతుందని, వాక్కు,వివేకం,బుద్ధి,విద్య, కళలు,విజ్ఞానం వంటి వాటికి అధిదేవతగా సరస్వతి దేవిని పూజిస్తారని పేర్కొన్నారు.చాలా వరకు సరస్వతి దేవి హంస వాహినిగా,వీణాపాణిగా, పుస్తక మాలాధారిణిగా మనకు కనబడుతుందని, సరస్వతి వర్ణనల్లో తెలుపు రంగుకు విశేషమైన ప్రాముఖ్యత ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు, ఆవోపా కార్యదర్శి పాంపట్టి అనిల్,ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి ఎల్మి రవి, దొంతుల లక్ష్మీనారాయణ, చాడ సురేష్,కోట కిరణ్ కుమార్,చీలమంతుల శివకుమార్, పాంపట్టి అరుణ్,చిట్టిమెల్లి శ్రీనివాస్,చకినం కేదార్నాథ్, మహాజన్ రాం,ర్యాగళ్ళ సాయిరాం,గుండా శివకుమార్ పాల్గొన్నారు.

## వెల్లుల్ల లో వసంత పంచమి వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మాఘా శుద్ధ శ్రీ పంచమి సందర్భంగా మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సరస్వతి మాత కు అభిషేకం గావించి, వస్త్రాలంకరణ చేసి వేద పండితులచే పూజా కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పదవ తరగతి విద్యార్థుల కొరకు పంపిన నోటుబుక్ లు,పెన్నులను అమ్మ వారి దగ్గర ఉంచి, విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,నంబి రాజేందర్ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా సీఎం సహాయనిది

టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** పేద, మధ్యప్రతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి అని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 8 లక్షల 15వేల గల చెక్కులను శుక్రవారం వారి నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. ఆపత్కాల సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు కోడిమ్యాల దీపక్ రాజ్,మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల రాజు,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,మాజీ ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రాములు,కల్లెడ గంగాధర్,ఎండి జాఫర్, పొన్నం భూమనందం,బైండ్ల శ్రీకాంత్,బద్దం అంజి రెడ్డి,ఏలేటి వినోద్,పిట్టల వెంకటేష్,పరశురామ్,మొగిలి రాజేందర్ సీఎం సహాయనిధి లబ్దిదారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎండిన పసుపును మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలి

మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** రైతులు మార్కెట్ యార్డుకు ఎండిన పసుపును తీసుకువచ్చి గరిష్ట మద్దతు ధరతో లబ్ధి పొందాలని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం వసంత పంచమి పర్వదినాన అడ్తి వ్యాపారులు పుల్లూరి రాములు, ముక్క హరీష్, ఎల్మి రవి, పుప్పాల అంజయ్య లతో కలిసి పసుపు కొనుగోళ్లను చైర్మన్ గోవర్ధన్ ప్రారంభించారు.కాగా మార్కెట్ యార్డులో పసుపు కాడి ప్రభుత్వ గరిష్ట దర. 14,500 పైగా ధర పలికింది. గోల ధర 13900 చూర గరిష్ట ధర 12600 మద్దతు ధర పసుపు కు లభించినది అని మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రెటరీ ఇంద్రసేనారెడ్డి, పాలకవర్గ సభ్యులు సంగు గంగాధర్, పుప్పాల గంగాధర్, పల్లి శేఖర్ గౌడ్, అనంతరెడ్డి, అడ్తి వ్యాపారులు పూల్లూరి రాములు, మహాజన్ నర్సింలు, పుల్లూరి నవీన్, మైలారపు రాంబాబు, పూల్లూరి సతీష్, ఎల్మి శంకరయ్య, సుతారి చిన్న అంజయ్య, శివకుమార్, పడిగెల హరీష్, పసుపు రైతులు రవి, శ్రీను, రాజేశ్వర్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో వసంత పంచమి వేడుకలు

**మల్లాపూర్,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యంపేటలో వసంత పంచమి వేడుకలు పురస్కరించుకొని అంగన్వాడి పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు శుక్రవారం నిర్వహించారు.ఈసందర్భంగా అంగన్వాడి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సర్పంచ్ తేలు నరేష్ పలకలు,బలపాలు నోట్బుక్ లు అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగ పోతయ్య,పంచాయతీ కార్యదర్శి మోబిన్, హనుమాన్ల అభిలాష్, అంగన్వాడి టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి,సుద్దాల కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ**

**రూ. 21 లక్షలతో మురికి కాలువలు, సిసి రోడ్లకు భూమి పూజ**

గంభీరావుపేట, ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి సల్పుతున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ అన్నారు. గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిఆర్ఐ నిధుల ద్వారా రూ. 21 లక్షలతో నిర్మించ తలపెట్టిన మురికి కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు గ్రామంలో అవసరమున్న చోట పనులు నిర్వహిస్తే ఆ ప్రాంత అభివృద్ధి జరగడంతో పాటు, ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ప్రజలకు అవసరమున్న చోట పనులు నిర్వర్తించి చేపట్టదలచిన పనులు



అధికారులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేస్తేనే గ్రామం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాతర వేణి భాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ వేణు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కాంట్రాక్టర్ మూల రామచంద్రారెడ్డి లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి చిన్నారులకుఅక్షరాభ్యాసం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని జంగం రెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పండుగ సునీత తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు. అనంతరం నూతన సర్పంచ్ తో పాటు,పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు వర్ష,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్, ఉప సర్పంచ్ మలమారి శ్రీనివాస్,వార్డు సభ్యులు,ఆయా రేణుక, చిన్నారులు ఉన్నారు.

## గండి లచ్చపేటలో సీఎం కప్ పోటీలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో సీఎం కప్ పోటీలను సర్పంచ్ జంగిటి అంజయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య,విద్యార్థులు,ఉపాధ్యాయులు,వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..

## నేతాజీ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ ఆవరణలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ మామిడి రాజు నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యులు సుశీల,వంశీ,సుమన్, శ్రీకాంత్,నాయకులు నరేష్,ఒగ్గు రమేష్,కొట్టే వెంకన్న, గడ్డం రవీందర్ రెడ్డి,దేవయ్య,మామిడిరాజు,రహిమున్నిస, నర్సయ్య,ఎర్రోజు రవితేజ, సంతోష్ కుమార్,ఎలుక రాము,దయ్యాల మహేష్ పాల్గొన్నారు.



## ఉపాధి చట్టం నిర్వీర్యానికి కుట్ర

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండల కేంద్రంలో రచ్చ బండ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నేతలు శుక్రవారం చేపట్టారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు.ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. వ్యతిరేక చట్టాలు,వీబిజి రామ్ జి చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదన్నారు.కేంద్రంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాలను అనగాదొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ఈ విషయంలో ప్రజలంతా అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ పల్లెల నుండి పట్టణాలకు వలస పోయే పరిస్థితి వచ్చిందన్నారు.ఇది ముమ్మాటికి ఉపాధి చట్టానికి తూట్లు పొడిచే విధానానికి కేంద్ర ప్రభుత్వం పట్టణీకరణను ప్రోత్సహించే ప్రయత్నం అని అన్నారు.ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రజలు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధమైన పని హక్కును కేంద్రం లాక్కుంటోందని ఫైర్ అయ్యారు.కార్పొరేట్ లాభాల కోసం బీజేపీ ప్రభుత్వం పేదల బతుకులను బలిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ,గ్రామాన ప్రజలకు కేంద్ర సర్కార్ విధానాలను చాటి చెప్పాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ ప్రైమరీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు ఎర్ర సుమన్,బండి శ్రీనివాస్,బోడ రాజు,పరమేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం మల్యాల, బండపల్లి గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో వసంత పంచమని పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు,సర్పంచ్ లు కటకం మల్లేశం, మాందాల శారద అబ్రహం ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపర్తి నరేష్ ఉపాధ్యాయులు ఆనంద రెడ్డి,శ్రీలత, సరిత అంగన్వాడి ఉపాధ్యాయులు సంధ్య, జ్యోతి, అనిత, మంజుల , పద్మ పిల్లల తల్లులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## పోషకాహారం నిత్యం తీసుకోవాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



టీబీ పేషెంట్లు కచ్చితంగా నిత్యం పోషకాహారం తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. అలాగే మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి నెలా రూ. వెయ్యి సహాయం అందిస్తున్నారని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో కలిపి మొత్తం 353 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, ఐఎంఏ అధ్యక్షురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో మండల విద్యార్థులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వి రేష్మ, పండుగ సహస్ర పాల్గొన్నట్లు గైడ్ వి.మహేష్ చంద్ర శుక్రవారం తెలిపారు.విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ గ్లౌజ్ అనే ప్రాజెక్టు పై ద్వితీయ స్థానం పొందారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రేమలత,గ్రామ సర్పంచ్ మామిడి రాజు,ఉప సర్పంచ్ నాగరాజు శర్మ, వార్డు సభ్యులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త :** తంగళ్లపల్లి మండలం దేశాయి పల్లె గ్రామంలో పలువురు దివ్యంగులకు ట్రై సైకిళ్ళు ను యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపధ్యక్షుడు మునిగేలా రాజు పంపిణీ చేశారు.ఈ మేరకు సారంపల్లి,దేశాయ్ పల్లె గ్రామాల్లో పలువురు దివ్యంగులకు ట్రై సైకిళ్ళ అవసరాన్ని జిల్లా సంక్షేమ అధికారుల దృష్టికి మునిగల రాజు తీసుకెళ్లారు.మొదటగా దివ్యాంగుల కోసం రెండు ట్రై సైకిళ్లు దేశాయ్ పల్లె గ్రామ దివ్యాంగులకు మంజూరు కాగా వారికి ట్రై సైకిళ్లు ను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ట్రై సైకిళ్ల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు దివ్యాంగుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సారంపల్లి గ్రామానికి మంజూరైనా ట్రై సైకిల్ ను శనివారం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగెల రాజు, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గుగిళ్ళ భారత్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎడ్ల తిరుపతి,దేశాయిపల్లె గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు రాజిరెడ్డి,బాలరాజు, లింగారెడ్డి,దేవయ్య,కంకణాల తిరుపతి,శ్రీనివాస్,బాబు, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## ఇంటర్మీడియేట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యలో విప్ల వత్మక మార్పులకు నాంది పలుకుతూందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్మీడియేట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య సూచించారు. శుక్రవారం జగిత్యాలలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "అధ్యాపకుల తల్లిదండ్రుల" రెండవ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతితో పాటు వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాత పూజ నిర్వహించారు. తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రిన్సిపాల్, డి. నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో పెరుగుతున్న అడ్మిషన్స్ గురించి ఫలితాల గురించి వివరించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యా బోర్డ్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలుకుతూ కళాశాలలో మౌలిక వసతుల కల్పన, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ఫైర్ ఎమర్జెన్సీ గురించి విద్యార్థులకు వివరించారు. నాణ్యమైన విద్యను అందించుటకు గాను ఈపిసెట్, జే ఈ ఈ, మెయిన్స్, నీట్, లాసెట్, సీఏ మొదలైన కాంపిటీటివ్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమిక విద్యకు సంబంధించిన ఫిజిక్స్ వాలా, క్లాట్ మొదలైన విద్యా విధానం గురించి తల్లిదండ్రులతో వివరించారు. అలాగే తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనపరిచి పిల్లలను పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులను చేయాలని కోరారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులను పిలిచి వారికి సన్మానము చేసి అభినందించారు. పూర్వ విద్యార్థులు తమ యొక్క అనుభవాలను తోటివారితో పంచుకున్నారు. అలాగే విధినిర్వహణలో బిజీగా ఉండి రాలేని పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి. నాగభూషణం , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# వసతి గృహాల్లో మౌలిక వసతులు ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వసతి గృహాల లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం నాబార్డ్ నిధులు 80 లక్షలతో అదనపు తరగతి గదులు మరియు మౌలిక వసతుల కల్పనకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూకస్తూర్బా కళాశాలలో నీటి సమస్య ఉందని, పరిష్కారానికి జియెలాజికల్ అధికారి సహకారం తో బోర్ వేసి నీటి వసతికి శాశ్వత పరిష్కారం చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రహరీ ఎత్తు పెంచడం తో విద్యార్థినులకు భద్రత, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. విద్య తో పాటే వికాసం.. రాయికల్ లో కస్తూర్బా మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు మంజూరు, బీర్ పూర్ లో నూతన కస్తూర్బా పాఠశాల ఏర్పాటుతో విద్య కు అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం జరిగింది. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జూనియర్ కళాశాల జగిత్యాల నీట్ శిక్షణ కు ఎంపిక అవడం అభినందనీయం. నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి విద్యార్థులు వారి కలను సాకారం చేసుకోవాలి. విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు ఎమ్మెల్యే. విద్య వైద్యానికి జగిత్యాల హబ్ గా మారింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, ఎంఈఓ చంద్రకల, ప్రిన్సిపాల్ కవిత ,సత్యనారాయణ, త్తి ధనుంజయ్, అమర్నాథ్ రెడ్డి ,గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ ,గట్టు సతీష్, గోలి శ్రీనివాస్ ,చెట్పల్లి సుధాకర్ ,జంబర్తి రాజ్ కుమార్, క్యాదసు నాగయ్యా ,వార్డు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల జూనియర్ కళాశాలకు రూ.14.10 లక్షల నిధులు

## పేరెంట్స్ కమిటీ సమావేశంలో ప్రిన్సిపాల్ వేణు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం ప్రిన్సిపాల్ వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ కమిషనర్ ద్వారా కళాశాలకు రూ.14 లక్షల 10 వేల స్పెషల్ ఫండ్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో కళాశాలలో పలు మైనర్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. విద్యార్థులు ఇంటివద్ద క్రమశిక్షణతో చదివేలా తల్లిదండ్రులు సహకరించాలని, ఈ విద్యాసంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇదే కళాశాలలో చదివి నేడు గ్రామ సర్పంచ్‌గా ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహాయ సహకారాలతో కొడిమ్యాల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# తిప్పన్నపేట గ్రామ నాలుగో వార్డు ఖాళీ స్థలం కబ్జా

## అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న బోదనపు చందు, బోదనపు నర్సయ్య, పుట్ట గంగాధర్, బక్కూరి నాగరాజులపై ఫిర్యాదు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామ నాలుగోవ వార్డులోని ఖాళీ స్థలంలో బోదనపు చందు, బోదనపు నర్సయ్య, పుట్ట గంగాధర్, బీర్పూర్ మండల పంచాయతీ కార్యదర్శి బక్కూరి నాగరాజు అనే వ్యక్తులు ప్రభుత్వ నియమాలను పాటించకుండా, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని గ్రామానికి చెందిన ఖాళీ స్థలం గ్రామస్తులకు ఉపయోగపడకుండా ఆక్రమణకు గురవుతున్నందున తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 సెక్షన్ 232 ,ఖాళీ భూములపై ఆక్రమణలకు ఐపిసి సెక్షన్ 441 ఉల్లంఘించిన అక్రమార్కులపై విచారణ జరిపి. అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆ భూమిని గోపాలరావుపేట, తిప్పన్నపేట, పెర్కపల్లి మహిళా సంఘ భవన నిర్మాణానికి కేటాయించి మిగిలిన ఖాళీ స్థలాన్ని గ్రామ ప్రజల కోసం లైబ్రరీ నిర్మాణానికి కేటాయించాలని తిప్పన్నపేట గ్రామ పంచాయతీ ప్రజలు జగిత్యాల డిస్టిక్ పంచాయితీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.



# జగిత్యాల వార్త



## అంగన్ వాడి పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాసం వసంత పంచమి వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కండపల్లి , బుడగ జంగాల కాలనీ, నరసింహులపల్లి, లో అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి పురస్కరించుకొని ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసా లను నిర్వహించటం జరిగిందని తెలిపారు. చదువు యొక్క విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకొని అంగన్వాడి కేంద్రం భవితకు తొలి పునాది అని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రం యొక్క సేవలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకి అవగాహన కల్పించడం జరిగింది ఒక పండుగ వాతావరణం లో పిల్లలందరికీ అక్షరాభ్యాసాలు చేయించి ప్రీస్కూల్ కార్యక్రమాలని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగిటి సత్తవ్వ , ఉప సర్పంచ్ రమేష్ గ్రామ పెద్దలు సురేందర్, వెంకటేష్, గంగాధర్ సతీష్ శేఖర్ పంచాయతీ సెక్రెటరీ సురేష్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వేణు, రేఖ , ఉపాధ్యాయ బృందం, ఎం.ఎల్.హెచ్.పి సరిత, ఏ ఎన్ ఎం దీవెన, ఆశా వర్కర్ సంజీవ రాణి అంగన్వాడీ టీచర్లు శ్రీలత , పద్మ, శ్రీలత, జమున పెద్దలు మరియు చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## కల్లెడ ఫారెస్ట్ లో ముమ్మరంగా వన్యప్రాణుల గణన

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో అడవి జంతువుల వార్షిక గణనలో భాగంగా అడవుల్లో ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రత్యేకంగా మాంసాహార జంతువుల గణనను చేపట్టారు. జంతువుల అడుగుజాడలు, విసర్జితాలు, ఇతర ఆనవాళ్ల ఆధారంగా ఈ లెక్కింపు ప్రక్రియను నిర్వహించడం జరిగింది. వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా ఇలాంటి గణనలు అడవిలో జంతువుల లభ్యతను తెలుసుకోవడానికి ఈ గణన ఎంతో కీలకం కానుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రవీందర్ నాయక్, టిఎం లక్ష్మణ్ ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రం లోని పీ.ఎం.శ్రీ. ఎం. పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ హెచ్ఎం అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎం.ఎం.ఎఫ్.ఎల్ హెచ్.ఎం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం రోజు "నేషనల్ ఓటర్స్ డే" నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమము లో బాగంగా విద్యార్థుల ద్వారా జాతీయ ఓటర్ దినోత్సవం ప్రతిజ్ఞను చేపించి, అనంతరం విద్యార్థులచే స్లొగన్స్ నినాదాలు "యువర్ ఓట్ యువర్ రైట్" "ఓట్ ఫర్ ఫ్యూచర్" నినాదాలు చెపిచ్చి ఓటు విలువ గురించి వివరించినట్టు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో కుల, మత ,వర్గ, వర్ణ, ప్రాంతీయ వివక్షత లేకుండా అందరికీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిదన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ,ఉపాధ్యాయులు భోగ నాగరాణి ,షేక్ రజియా, బి. లలిత జి. మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

పొరపాట్లకు తావివ్వకుండా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని కరీంనగర్ నగరపాలిక, హుజురాబాద్, చొప్పదండి , జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి టీఓటీ, ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదివి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర కీలకమన్నారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి విషయం పరిశీలిస్తూ,ఏఆర్ఓలు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ క్రాస్ చెక్ చేసుకుంటూ సమస్యలు తలెత్తకుండా ముందు చూపుతో వ్యవహరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ల స్వీకరణ , స్క్రూటినీ చేసే విధానం వివరించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలవేళ అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ఆర్వోలు,ఏఆర్ఓలు తమ విధులను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో వసంత పంచమి వేడుకలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

విద్యార్థులకు వసంత పంచమి ఒక గొప్ప పండుగని,సరస్వతి మాతను ఆరాధించడం వలన విద్యలో విజయాలను సాధించడం తథ్యమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వావిలాలపల్లిలోని విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వేద బ్రాహ్మణుల సమక్షంలో నిర్వహించినటువంటి వసంత పంచమి వేడుకలకు విశిష్ట అతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిని ప్రసాదించే సరస్వతి మాతను నిత్యం ఆరాధించాలన్నారు. అమ్మవారిని వివిధ నామాలతో వివిధ ప్రాంతాలలో కొలవడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు జ్ఞానం, వివేకం, బుద్ధి, విజయం, ధైర్యం, అభయం రావాలంటే అమ్మవారిని కొలవాలని తెలిపారు. అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని శిశిర రుతువులో వసంతున్ని స్వాగతించడం జరుగుతుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు కలలను పంపిణీ చేశారు.విద్యాసంస్థల్లో వసంత పంచమి వేడుకలను గొప్ప పండుగగా నిర్వహించడం ఆనవాయితి అని ఈ సంవత్సరం కూడా రెట్టింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. వేడుకలో భాగంగా సరస్వతి హోమాన్ని కూడా నిర్వహించి విద్యార్థులకు శుభ ఫలాలు,సమాజంలో శ్రేయస్సు ఉండాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు ,శ్రేయోభిలాషులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఈనెల 25న



నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ ృ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరాలు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని

## అచీవర్స్ లో వసంత పంచమి వేడుకలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని శుక్రవారం సరస్వతీ హోమం, అభిషేకం పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువుల తల్లి అనుగ్రహం విద్యార్థుల అందరి పైన ఉండాలని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా వసంత పంచమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులు వచ్చే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని వేద పండితుల ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు...




## పోరండ్ల లో ఉచిత వైద్య శిబిరం....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పోరండ్ల లో శుక్రవారం సాయంత్రం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డ్రా లోకేశ్ వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని లోకేష్ సూచించారు. ఆసుపత్రి సిబ్బంది రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపులో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు. క్యాంపులో పరీక్షలు చేయించుకున్న వారికి ఆసుపత్రిలో ఒకసారి ఉచితంగా ఓపీ, 20 డిస్కౌంట్ తో వైద్య పరీక్షలు ఉంటాయని రఘు తెలిపారు.




## ప్రతిభను ప్రోత్సహించడంలో టీజీఐసీ కీలకపాత్ర

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

యువత ప్రతిభను ప్రోత్సహించడంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టి జి ఐ సి) కీలక పాత్ర పోషిస్తున్నదని, వారి ఆవిష్కరణలు పోటీ మార్కెట్ కు తట్టుకునే విధంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.



జిల్లాలో ఉన్న ఔత్సాహిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడంలో భాగంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కరీంనగర్ లోని ఐటీ టవర్ లో "ఇన్నోవేషన్ పంచాయత్ " కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించింది. ఈ సదస్సుకు కరీంనగర్, సిద్దిపేట, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుండి 60కి పైగా ఔత్సాహిక వ్యవస్థాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. నిధుల సేకరణ, వ్యాపార విస్తరణ, మార్కెటింగ్ మెళకువలకు సంబంధించి తమకున్న సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఆవిష్కరణ సవాలతో కూడినదని, వాటిని అమలు చేసే సమయంలో ఎన్నో అడ్డంకులు, లోపాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. వాస్తవ ప్రపంచానికి తగినట్లుగా ఉత్పత్తిని తీర్చిదిద్దడం చాలా అవసరమని తెలిపారు. ఆవిష్కరణలో వచ్చే కష్టాలు విజయానికి మార్గాలుగా భావించి వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఆలోచనలు సమాజంలో ప్రభావవంతమైన పరిష్కారాలుగా మారాలని ఆకాంక్షి ంచారు. యువత, విద్యార్థులు తమ ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలపై మాత్రమే ఆధారపడకుండా మార్కెట్లో స్వతంత్రంగా నిలబడే స్థిరత్వాన్ని కలిగి ఉండాలని అన్నారు. కాలానికనుగుణంగా తమ సాంకేతికను మార్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తెలంగాణలో యువత సృజనాత్మకత కొదువు లేదని, సరైన మార్కెట్ తోడైతే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీ సీఈవో మేరాజ్ ఫహీమ్, కమ్యూనికేషన్ మేనేజర్ బుద్ధవరపు వాణి పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ ఎఎన్సిలలో వసంతపంచమి వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని కరీంనగర్ కోరా జాన్సన్,ఎ.ఎన్.సి పాటశాలలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రెడ్డి, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్ రెడ్డి,విద్యార్థులు, తల్లితండ్రులు,ఉపాధ్యాయ బృందం కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి పూజలు శుక్రవారం నిర్వహించారు.అనంతరం పాఠశాల యాజమాన్యం కొత్తగా వచ్చిన పిల్లలకి పలకలు, పెన్నులు,మిటాయిలు పంచిపెట్టి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం డైరెక్టర్లు హరికృష్ణ,సంతోషరెడ్డి లు మాట్లాడుతూ అమ్మవారి పుట్టినరోజున విద్యార్థులు పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవతరగతిలోకి అడుగుపెడుతున్నందుకు శుభకాంక్షలు తెలియజేసారు. విద్యార్థినీ విద్యార్థులు అమ్మవారి శ్లోకాలు నృత్యాలు ప్రదర్శించారు.



## రోడ్డు భద్రత.. అమ్మ బాధ్యత.. చిన్న నిర్లక్ష్యం.. నిండు ప్రాణాలను అరిస్తుంది..

# నియమాలు పాటించండి.. నిండు ప్రాణాలను కాపాడుకోండి.. ఎసిపి మాధవి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఒక చిన్న నిర్లక్ష్యం.. క్షణకాలంలో నిండు ప్రాణాలను హరిస్తుంది. నియమ నిబంధనలు పాటిస్తే.. రోడ్డు భద్రతల్లో అమ్మ కన్న కడుపు చల్లగా ఉంటుంది. మన ఎదురుగా వచ్చేవారు ప్రాణాలను సైతం మనమే కాపాడిన వారమవుతాం. ఇరువురు భద్రతపై దృష్టి సారిస్తే.. ప్రాణాలు కాపాడుకున్న వారమవుతామని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ వాసంశెట్టి మాధవి అన్నారు. శుక్రవారం రోడ్డు సురక్ష అభియాన్.. రహదారి భద్రత అభియాన్, 2026 ట్రాఫిక్.. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీస్‌కమీషనర్ గౌస్ అలం అధేశాల మేరకు హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, జమ్మికుంట డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యువత, ఉద్యోగులు వ్యాపారులు అధిక సంఖ్యలో హజరైయ్యారు. హుజురాబాద్‌లో సిఐ కర్ణాకర్ ఆధ్వర్యంలో, జమ్మికుంటలో పట్టణ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, తహసిల్దార్ జక్కని నరేందర్, ఐఎంఏప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రముఖ నేత్ర వైద్యులు సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఆర్డీవో మాట్లాడుతూ రోడు భద్రతలో చిన్న పొరపాటు ప్రాణాలను అరిస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి, ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎసిపి మాదవి మాట్లాడుతూ రోడ్డు భద్రత మనందరి బాధ్యతగా గుర్తించాలని అప్పుడే మనల్ని నమ్ముకుని జీవిస్తున్న మన కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడుకున్నవారమవుతామని ఎసిపి మాధవి అన్నారు. ఎక్కువగా యువత హై సిసి ద్విచక్రవాహనాలు, ఫోర్ వీలర్స్‌పై నిబంధనలు అదిగమించి, హై స్పీడ్‌లో వాహనాలు నడపడం వల్ల.. మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల, చేవిలో బ్లూటూత్ పెట్టుకుని నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, అంగవైకల్యం గల వ్యక్తులుగా మిగిలిపోతున్నారని, తల్లిదండ్రులు ప్రసాదించిన నిండు జీవితాలను ఎవరికి వారే స్వయంకృత అపరాదంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఎసిపి మాధవి ఆవేదన వ్యక్తం చేసారు. వాహనాలు నడిపేటప్పుడు మన ప్రాణాలు... మన కుటుంబం ఎదుటివారి ప్రాణాలపై ఒక్క క్షణకాలం ఆఆలోచించి రోడు నిబంధనలకు లోబడి వాహనాలు నడిపితే ప్రాణాలు కాపాడుకున్న వారమవుతామని ఎసిపి అన్నారు. ఎప్పుడైన నిర్లక్ష్యం మూలంగానే గాలిలో కలిసిపోతున్నామని ఎసిపి ఆవేదన వ్యక్తం చేసారు. ఇక్కడికి హజరైన యువతకు ఒక సూచన చేస్తున్న ఒక్క తల్లిగా... ఒక శ్రేయోభిలాషిగా.. ఒక పోలీస్ అధికారిగా వార్నింగ్ ఇస్తున్న నిబంధనలు పాటించండి.. ప్రాణాలు కాపాడుకోవండి అంలూ మాధవి విజ్ఞప్తి చేసారు. కార్లు నడిపేవారికి కారులో ఉన్న సీట్‌బెల్టులు జరిమానాలు విధించడం కాదని, ప్రాణాలు కాపాడుకునడానికి మాత్రమేననిఎసిపి మాదవి అన్నారు. మైనర్స్‌కు ఎట్టిపరిస్థితుల్లోను ఇవ్వరాదని, ఒకలవేళ ఇస్తే తల్లిదండ్రులు చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. కళాబృందాల చేత ఆటపాటలతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అంతకుముందే రెండు పట్టణాలలో భద్రత వారోత్సవాలపై భారీ మోటర్ వాహనాలచే భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బండ్లు నడిపే వారికి లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్‌లు నియమనిబంధనలు పాటించాలని ఆమె అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వాహనాదారుడు హెల్మెట్ ధరించి, వాహనాలు నడపాలని ఎసిపి మాధవి సూచించారు. ఈ సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో సమావేశానికి హజరైన హెల్మెంట్ లేని వారికి రెండు చోట్ల మూడు వందలకు పైగా హెల్మెట్‌లు పంపిణీ చేసారు. హైల్మెట్‌లు తలకు ధరించాలని, బండికి పెట్టెకోవాలని ఎసిపి మాధవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కెసాంపు సమ్మయ్య సిఐలు కర్ణాకర్, పులి వెంట్, లక్ష్మినారయణ, రిటైర్డ్ ఉద్యోగులు జనార్ధన్, ఖాలీద్ హుస్సేన్, వీరస్వామి, వెంకన్న, సాగర్‌లతో పాటు వందలాది మంది కార్యకర్తలు ఎస్సైలు పలువురు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికలకు.. జమ్మికుంట, హుజురాబాద్‌లో బిజెపి పార్టీ సర్వం సిద్దం..

# బిజెపి జిల్లా అధ్యక్షులు.. గంగాడి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరుగనున్న కార్పోరేషన్ మున్సిపల్ ఎన్నికలకు అటు ఎన్నికల కమీషన్, ప్రభుత్వ యంత్రాంగం సర్వత్ర సిద్దం అవుతుంది. ఈ తరుణంలోనే రాజకీయ పార్టీలు పోటాపోటీగా వారి పార్టీల ఉనికిని చాటుకోవడానికి చేరికలు, కూడికలతో ఇటు మున్సిపాలిటీ పరిధిలో, అటు జిల్లా కేంద్రంలో తలమునకలు అవుతున్నారు. ఇది ఇలా ఉండగా.. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు మధుసూదన్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ తాజా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయలు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నేతలు స్థానిక బిజెపి నేతలకు, కార్యకర్తలకు దిశ నిర్ధేశం చేసారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రేపు జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు బిజెపి అగ్రనాయకత్వం సిద్దంగా ఉందని, ఇప్పటికే ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో ప్రధాని మోది నాయకత్వంలో బిజెపి జెండా పట్టుకుని దశదిశలా సబ్బండ వర్గాల ప్రజలకు చేరవవుతున్నారని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలపై బిజెపి కాషాయం జెండా ఎగురవేయాలని నేతలు పిలుపునిచ్చారు. 12సంవత్సరాల మోది పాలనలో అవినీత రహిత పాలన అందిస్తూ ప్రతినెల దేశవ్యాప్తంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తూ, పేద, మధ్య తరగతి ప్రజల ఆకలి తీర్చుతున్నాడని కృష్ణారెడ్డి గుర్తు చేసారు. పేద కుటుంబాలకు డబల్ బెడ్‌రూం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే నిర్మాణం అవుతున్నాయని కృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల దాహర్తి తీర్చేందుకు ఇప్పటికే కొట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో యువతను జాతీయ, అంతర్జాతీయ క్రీడకారులుగా తీర్చిదిద్దడానికి 6కోట్ల 50లక్షల నిధులను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మంజూరు చేయడం జరిగిందని, దానికి సంబందించిన పనులు జరుగుతున్నాయన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో బిజెపి పార్టీ ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే.. మరిన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని అధిక నిధులు ఇచ్చి, రెండు మున్సిపాలిటీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, రమేష్‌యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్ డివిజన్‌లో వసంత పంచమి వైభవం..

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..

### చిన్నారులకు అక్షరాభ్యసాలు..

### అమ్మవారి ఆలయాలలో కోలాహాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిదిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిదిలో శుక్రవారం వసంత పంచమి (శ్రీపంచమి) చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినంగాను, ముక్కోటి దేవతమూర్తులకు ఆ తల్లి దర్శనమిచ్చిన పవిత్ర రోజుగాను పురణాలు చెబుతున్నాయి. ఈ పవిత్ర దినాన్ని బాసర సరస్వతిదేవి (వర్గల్ సరస్వతిదేవి) అమ్మవార్ల క్షేత్రాలలో జరిగే విధంగానే వసంతి పంచమి సందర్భంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలోని అమ్మవార్ల ఆలయాలలో వసంతి పంచమి వైభవం.. అత్యంత



భక్తిశ్రద్దలతో కన్నుల పండుగగా జరిగింది. ఎక్కడ చూసిన అమ్మవారి ఆలయాలలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు.. పలక, బలపం, పుస్తకం నోట్ బుక్, పెన్ను, పెన్సిల్ అమ్మవారి దగ్గర నివేదనగా పెట్టి బ్రాహ్మణుల చేత శ్రీకారం (అక్షరాభ్యాసం చేయించారు. జమ్మికుంట పట్టణ శివారులోని శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రదాన అర్చకులు రేవూరి కళ్యాణ్‌రాం శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని సప్త వర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా తీర్చిదిద్దారు. పుష్పాలతో అమ్మవారిని బాసర జ్ఞాన సరస్వతి దేవి రూపంగా తీర్చిదిద్ది పుష్పాలతో తల్లి చేతిలో వీణపానిని అలంకరించారు. ఆలయానికి భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు తండోపతండాలుగా తరలివచ్చారు. పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయం, శ్రీ వెంకటేశ్వరాస్వామి ఆలయం, శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వసంతి పంచమి వేడుకలు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగానాయకుల గుట్ట వద్దగల శ్రీ జ్ఞానసరస్వతి ఆలయంలో వసంతి పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కన్యాకపరమేశ్వరి ఆలయంలో బ్రాహ్మణులు అమ్మవారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇదే విధంగా ఇల్లందకుంట శ్రీసీతారమచంద్రస్వామి ఆలయం, కమలాపూర్, వీణవంక, సైదాపూర్, శంకరపట్నంలోని ఆలయాలలో వసంతి పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించగా, జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.



# ప్రజలు ఖచ్చితంగా రోడ్డు భద్రత పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో రోడ్డు భద్రతపై అవగాహన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**





పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో ఖచ్చితంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. రామగుండం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ నేతృత్వంలో రామగుండం సర్కిల్ పోలీసు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం సిపి అంబర్ కిషోర్, రామగుండం ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంతా హాజరయ్యారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్టీపీసీ ఉద్యోగులు, యువకులు,ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్ పాటల ద్వారా అవగాహన కల్పించడంతోపాటు, గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటి దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్ అధికారులు, ఎన్టీపీసీ అధికారులు కలిసి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అరైవ్ అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మనం నిబంధనలు పాటించినప్పటికీ, ఎదుటివారి నిరక్ష్యంల్ల వల్ల డా ప్రమాదాలు జరిగే అవకాశ ముందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఎన్టీపీసీ ఇడి చందన్ కుమార్ సమంతా మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్ సేఫ్టీ పాటించేలా చర్యలు తీసుకుంటామని, వాటిని ఉల్లంఘించిన వారి వివరాలను పోలీసులకు తెలియజేస్తామని తెలిపారు. ఇది బాధ్యతగల పౌరుడిగా తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి సిహెచ్.శ్రీనివాస్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ రావు, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్ స్వామి తదితరులున్నారు.




## మదర్ థెరిస్సాలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ సరస్వతీ మాత చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సామూహికంగా సరస్వతీ మాత శ్లోకాలు పటించి, స్తుతించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు వంశీరాజ్, శ్రీధర్, రవి, సవిత, అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కుమార్, బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, డిప్లమా విద్యార్థులున్నారు.

# అంకితభావంతో పని చేస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాష్టంలో మన జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా కషి చేయాలని అన్నారు. జిల్లా విద్యాధికారిని శారద మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల బలోపేతం కోసం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అక డమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, పిఎస్హెచ్ఎంఎ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అత్తె రాజారాం, ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క వెంకటస్వామి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మంజులత, మహిళా కార్యదర్శి రాజమణి, జిల్లా ఆర్థిక కార్యదర్శి పులి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోట శ్రవణ్ రెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి నూతి మల్లన్న, రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యులు కర్రె మధు సూధనరెడ్డి, జిల్లా కార్యదర్శి సముద్రాల ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దుంపేటి రాజేశం, వెంకటేశం, ఉపా ధ్యాయ మిత్రులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి పాఠశాలలో అక్షరాభ్యాసం

**గోదావరిఖని, ప్రభాతవార్త;**



స్థానిక అడ్డగుంటపల్లి, ఎన్టీపీసీలోని కృష్ణవేణి విద్యాసంస్థల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ మాత పుట్టినరోజును పురస్కరించుకొని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. వేద పండితుడు సంతోష్ మంత్రోచ్ఛారణల మధ్య పాఠశాల డైరెక్టరు శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల దంపతులు పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో ఓనమాలు దిద్దించారు. పదో తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దాపూర్ అభివృద్ధికి గ్రామ సభ గ్రీన్ సిగ్నల్

**డ్రైనేజీలు, రహదారులపై కీలక నిర్ణయాలు**

**ప్రజా సమస్యలపై చర్చ, అభివృద్ధి దిశగా అడుగులు**

**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు,సర్పంచ్ తొగరు శ్రీనివాస్**



**జూలపల్లి,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలపై చర్చ ద్వారానే అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తామని పెద్దాపూర్ సర్పంచ్,జూలపల్లి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి,వాటి పరిష్కారానికి కీలక తీర్మానాలు చేశారు.గ్రామ ప్రజల సౌకర్యార్థం డ్రైనేజీ వ్యవస్థ: పూడ్చివేయబడిన పాత డ్రైనేజీలను తిరిగి తెరిపించడం. ప్రధాన కాలువ నిర్మాణం: బస్టాప్ నుండి ఎస్సీ కాలనీ వరకు మెయిన్ డ్రైనేజీని నిర్మించడం.రక్షణ చర్యలు: గ్రామ సమీపంలోని మంచి నీటి బావుల చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయడం. రహదారులు: గ్రామంలోని అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టి సరి చేయడం,నియామకం: గ్రామ అవసరాల కోసం కొత్త కారోబార్‌ను నియమించడం వంటి వివిధ పనులకు ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారానికి పాలకవర్గం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ప్రజా సహకారంతో అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలి పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,ఉప సర్పంచ్ జెల్ల కనుకయ్య,వార్డు సభ్యులు తీగల అశోక్, పెసరు లచ్చయ్య,బైర మల్లమ్మ,షహీన్ బేగం,కళ్ళేపెల్లి పోచలు,కళ్ళేపెల్లి స్వామి,కళ్ళేపెల్లి మహేందర్, గ్రామస్తులు బుర్ర మహేష్,రంగు రాజ్ కుమార్,నల్లల నరేష్,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,కాంతయ్య,కృష్ణ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి, సాయి ప్రగతి పాఠశాలల్లో వసంతి పంచమి వేడుకలు



**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బేగంపేటలోని సాయి ప్రగతి విద్యానికేతన్‌లో సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 65 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. వీరిలో డ్రా పద్ధతిన ఒక్కరిని ఎంపిక చేశారు. ఎంపికైన హన్సా శ్రీ (సబ్బితం)కి ఒక సంవత్సరం పాటు ఉచిత విద్య అందిస్తామని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన

**ఎస్సై దీకొండ రమేష్**

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శానగొండ గ్రామ శివారులోని ఇటుక బట్టి ప్రాంతంలో ఎస్సై దీకొండ రమేష్ రోడ్డు భద్రత పై అవగహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి,రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయరాదని,ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ గా వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తాయని,ట్రాఫిక్ కి సంబంధించిన నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డుకు అడ్డంగా అటు ఇటు కాకుండా పార్కింగ్ ఏరియాలో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని, ఎప్పుడైనా రోడ్డు ప్రమాదం జరుగుతే డయల్ 112 కాల్ చేసి రోడ్డు ప్రమాదం సంబంధించిన సమాచారం ఇవ్వాలి,సిగ్నల్ జంప్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు వీలందనైనంత త్వరగా తరలించాలి అని సూచించారు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనలు గూర్చి ప్రతిజ్ఞ చేయించినారు అలాగే రోడ్డు భద్రత కు సంబంధించిన పోస్టర్లను ను గ్రామస్తులకు అందించారు ఈ కార్యక్రమంలో ఇటుక బట్టి యజమాని గుంటి సదయ్య ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# కొండగట్టు ఆలయ అర్చకుల మెరుపు నిరసన

**ఆలయ ఈవో తీరుపై మండిపాటు**

**సడన్ గా నిరసనతో**

**భక్తులు అయోమయం**

మల్యాల/ ప్రభాతవార్త

తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శుక్రవారం సడన్ గా ఆలయ ఈవో పై అసంతృప్తితో రాజగోపురం ముందు బైఠాయించి నిరసన కు దిగారు, ఏపీ మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు స్వామివారి దర్శనానికి ఒకేసారి గుంపుగా వచ్చి దర్శనం చేసుకోవడంపై అర్చకులు, అధికారులు, ఈవో మధ్య వివాదం చెలరేగినట్టు తెలిసింది, ఈ క్రమంలో ఆలయ ఈవో వైఖరి పట్ల నిరసిస్తూ ఆలయ అర్చకులు మూకుమడిగా ఆలయ ముందు రాజగోపురం వద్ద అరగంటకు పైగా



నిరసన చేపట్టారు, దీంతో ఆలయంలో ఏం జరుగుతుందో భక్తులకు అర్థం కాక గందరగోల పరిస్థితి నెలకొంది, ఆలయంలో ఈవో తీరు పై అర్చకులు అసహనం వ్యక్తం చేశారు, అర్చకులు నిరసనగా దిగిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక నాయకులు, పోలీసులు వారి వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటామని పేర్కొన్నారు, కాగా, కొండగట్టు ఆలయంలో ఈవో శ్రీకాంత్ రావు పరిపాలన, భక్తుల ఏర్పాట్లను కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం తో పాటు ఆలయంలో ఉచిత దర్శనాలు, సిఫార్సులను నియంత్రించడం కొందరికి గిట్టడం లేదని భక్తులు అంటున్నారు, ఆదాయం పెంచే విధంగా ఈవో తీసుకుంటున్న కొన్ని కఠినమైన నిర్ణయాలు వల్ల, మధ్యలో ఏర్పడుతున్న అవగాహన లోపం తోపాటుగా సమన్వయం లోపం కారణమని పలువురు భక్తులు పేర్కొంటున్నారు, కాగా, ఈవో వైఖరి కూడా కొందరికి నచ్చకపోవడంపై పలు విమర్శ లు కూడా వస్తున్నాయి, సమ్మక్క జాతర నేపథ్యంలో వేల సంఖ్యలో భక్తులు అంజన్న దర్శనానికి వస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలను చోటు చేసుకోవడం పట్ల భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, ఇక్కడ అదనంగా అధికారులు సిబ్బంది ని నియమించి భక్తుల ఏర్పాట్లతో పాటు అభివృద్ధి పరిపాలన గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని కూడా భక్తులు కోరుతున్నారు,




## 25 నుండి శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఈనెల 25 నుండి ఫిబ్రవరి 3 వరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పెద్ద పండుగ పట్నాలు కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, శుక్రవారం ఈ మేరకు ఎల్లమ్మ గుడి ఆవరణలో కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను గీత కార్మిక సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు, ఈనెల 25 ఆదివారం రోజు ప్రారంభమయ్యే జోకు తిరగడం కార్యక్రమం తో పాటు 28న పోచమ్మ పండుగ ఫిబ్రవరి 1 నుండి 2 వరకు దేవత గంగ స్నానం, పుట్టదని ,సుంకదని కార్యక్రమాలతో పాటు 3న ఎల్లమ్మ బోనాలు పట్నాలు తో పాటు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు , యాగండ్ల రాజా గౌడ్, యాగండ్ల సుమన్ ,సంతోష్ గౌడ్ ,ఆంజనేయులు, బండారి తిరుపతి ,సుమన్ ,మహేష్, కరబూజ తిరుపతి పాల్గొన్నారు

## శివ నాగ దేవతాలయంలో ఘనంగా పుష్పార్చన

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం మేడం పల్లి గ్రామంలోని శ్రీ శివ నాగ దేవత ఆలయంలో వసంత పంచమి పురస్కరించుకొని ఆలయంలో శ్రీ స్వామివార్లకు పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఎదలాపురం భూపతి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు, భక్తులు హాజరై శ్రీ స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు,

## విద్యార్థుల భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలి

**మల్యాల కాలేజీ ప్రిన్సిపాల్ శివరామకృష్ణ**

మల్యాల/ప్రభాతవార్త

విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా సమిష్టిగా కృషి చేయాలని మల్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అన్నారు, శుక్రవారం విద్యార్థులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు, కళాశాలకు వచ్చే విద్యార్థులకు అధ్యాపకులు పాఠాలు చెబితే, వారి తల్లిదండ్రులు కూడా వారిపై పర్యవేక్షణ అవగాహన కలిగి ఉండాలన్నారు, ఉత్తమ మార్కులు సాధించేందుకు గాను, పేరెంట్స్ పిల్లల పట్ల ఎప్పటికప్పుడు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు, ఈ సందర్భంగా, కళాశాలలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యార్థుల పురోగతిని వారి తల్లిదండ్రులకు ఆయన వివరించారు,కాగా, మల్యాల కళాశాలలో చదివి పలు రంగాలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సన్మానించారు, కళాశాలకు వస్తున్న విద్యార్థులకు ప్రత్యేకించి ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం ,అల్పాహారం ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న తీరుపై కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు, ఫ్రీ ఫైనల్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు, పూర్వ విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేశాలను అందజేశారు, కార్యక్రమంలో మల్యాల సర్పంచి బొట్ల జయ తాటిపల్లి , తకలపెల్లి సర్పంచ్లు లత, పాల్గొన్నారు



## ఆయిల్ ఫామ్ సాగుపై సర్పంచులకు అవగాహన

మల్యాల/ ప్రభాతవార్త



ఆయిల్ ఫామ్ సాగుపై గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని ఇందుకు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు సహకరించాలని జిల్లా ఉద్యాన అధికారి శ్యాం ప్రసాద్ కోరారు, శుక్రవారం న్యాక్ లో మొదటి విడతగా మెట్పల్లి, కోరుట్ల ,కథలాపూర్ మండలాల సర్పంచ్ ల అవగాహన సదస్సులో మాట్లాడారు, ఈ సందర్భంగా ప్రభుత్వం ఆయిల్ తోటల పెంపకం పై అందిస్తున్న ప్రోత్సాహకాలు, లాభాలు సబ్సిడీ మార్కెటింగ్ వ్యవస్థ పై వివరించారు, ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణం పెంచడానికి సర్పంచులు కృషి చేయాలి అన్నారు, ఆయిల్ ఫామ్ సాగు వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చునని ఆయన అన్నారు , కార్యక్రమంలో ఉద్యన విస్తరణ అధికారి అనిల్ కుమార్ పాల్గొన్నారు,

**సర్పంచ్లకుఅవగాహన కల్పిస్తున్న దృశ్యం**

## ఓబులాపూర్ లో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో గ్రామస్తుల విరాళాలతో ఏర్పాటుచేసిన సరస్వతి మాత విగ్రహాన్ని వసంత పంచమి సందర్భంగా శుక్రవారం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం చిన్నారులకు సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసాలను నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచ్ గ్యాబ్రద కుమార్, ఉప సర్పంచ్ పొన్నం మల్లేశం, ఎంఈఓ జయసింహారావు, పంచాయతీ కార్యదర్శి తేజస్విని, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు , స్థానిక నాయకులు నరసింహారెడ్డి ,మధు, మొండయ్య,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగన్వాడీలలో సామూహిక అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు

మల్యాల, ప్రభాతవార్త

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం మల్యాల మండలంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన ల కార్యక్రమాలను జోరుగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 11 లో వార్డు సభ్యులు శనిగరపు తిరుపతి, కేంద్రం టీచర్ కటుకూరి కావేరి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలను, అన్నప్రాసన కార్యక్రమాలను తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వార్డు సభ్యులు తిరుపతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు చిన్నారులను చేర్పించి, అక్షరాభ్యాసాలతోపాటు పోషక ఆహారాన్ని అందించాలని సూచించారు, కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంతోషిని ఆయా రేణుక పాల్గొన్నారు, !!!.. తక్కలపల్లి, ముత్యంపేట లో .... అంగన్వాడి కేంద్రాలలో కేంద్రం టీచర్లు కటకం రజిత, తాళ్ల శోభ రాణి, మమత ల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలను అన్నప్రాస కార్యక్రమాలను పండగల నిర్వహించారు, ముత్యంపేట వార్డ్ మెంబర్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, కిషోర్ పాల్గొన్నారు,



# ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధిపై పూర్తి దృష్టి పెట్టాలి

-వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్-ప్రభాతవార్త:




సర్పంచ్ పదవికి వన్నె తెచ్చే విదంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు వ్యక్తిగత సమస్యలపై కాకుండా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపైనే దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు ,జిల్లా పరిషత్తుల మధ్య నిధుల కేటాయింపులో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఎంపిటీసీ, జెడ్పిటీసీ, ఎంపీపీగా పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేసిన ఆది శ్రీనివాస్, ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజల ఆదరణ లభిస్తుందని తెలిపారు. సర్పంచ్ పదవి నుంచే ఎమ్మెల్యే స్థాయికి ఎదగడానికి పునాది పడుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నూతన సర్పంచ్ పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని,గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ప్రజల మనస్సు గెలుచుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తూ గ్రామాల్లో మంచి పేరు సంపాదించాలని సర్పంచులకు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## వనరుల కేంద్రం..వనరులు కరువు

-మరమ్మతులు నోచుకోని ఎమ్మార్సి భవనం

-శిథిలమైన కిటికీలు, దర్వాజాలు -భయం భయంగా ఉద్యోగులు





**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** విద్యాశాఖ పరిపాలన సాగించే మం డల వనరుల కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. కొన్నేళ్లుగా ఆ భవనానికి మరమ్మతులు చేపించేం దుకు వనరులు కరువయ్యాయి. మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్సీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ పని చేసిన అధికారులు భవనం కు మరమ్మతులు చేయించకపోవడం తో కిటికీలు, ధర్వాజాలు పూర్తిగా విరిగిపోయాయి. వాన కాలంలో స్లాబ్ నుంచి జల కూడా వస్తుంది. నిత్యం మండలం నుంచి ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఆయా పనుల నిమిత్తం ఎమ్మార్సీ భవానికి వస్తుంటారు. భవనంలో సరైన సదుపా లేకపోవడంతో ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది సైతం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రతి యేటా ఎమ్మార్సీకి మెయింటెనెన్స్ చార్జీల నిమిత్తం దాదాపు రూ. లక్ష వరకు గ్రాంటును ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఉపాధ్యాయులతో సమావేశాలు, విద్యలో వస్తున్న మార్పులు, సానిటరీ ఇతర అవసరాల కోసం ఈ నిధులను వెచ్చించాల్సి ఉంటుంది. వీటికి ఖర్చు పోను మిగిలిన నిధులతోనైనా కొంత కొంత మరమ్మత్తులు చేయించాల్సి ఉండగా అధికారులు పట్టించుకోవడం లేదు. పలుమార్లు ఉన్నతాధికారులు దృష్టికి శిథిలావస్థ గురించి తీసుకువెళ్లిన పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి, ఎమ్మార్సీ భవనానికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంపంచమిని పురస్కరించుకొని పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్జు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతిదేవి ఆశీస్సులు ఎల్లవేళలా విద్యార్థులపై ఉండాలని పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సరస్వతిదేవి ఆశీస్సులతోభవిష్యత్తులో విద్యార్థులు మంచి ప్రయోజకులుగా కావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

ప్రభాతవార్త, వేములవాడ రూరల్:



వసంత పంచమి సంధర్భంగా రూరల్ మండలం లింగంపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్ వాడీలో చేరిన చిన్నారులకు,వేదపండితుల సమక్షంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ జలపతి, వార్డు సభ్యులు సునీత, సువర్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి అంగన్వాడి టీచర్ వాణిశ్రీ, ఆయా దేవమ్మ పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ కుంటేనే నాగరాజు తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ మనందరికీ ఆదర్శమని, ఆయన జయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టం అన్నారు. ఇక్కడ గ్రామపంచాయతీ సెక్రెటరీ అభిలాష్, నాయకులు బాలరాజు, మహేష్ యాదవ్, సాసాల రాజు, మహేష్, బుర్ర రమేష్, కనక సిద్ధిరాములు, విజయ్, భూమేష్ గౌడ్, నరేందర్, వంశీ, పరశురాములు రవి, రాజు ఉన్నారు.

## ఎన్గల్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి ని పురస్కరించుకొని చిన్నారులకు గ్రామ సర్పంచ్ ఆసనిపర్తి శోభారాణి సుధాకర్ అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు మాదాసు రమ, గడ్డం జ్యోతి పిల్లల తల్లులు పాల్గొన్నారు



# వేములవాడ వార్త



## మల్యాలలో వసంత పంచమి వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్

చందుర్తి ప్రభాతవార్త:




చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వెంకట నరసింహచార్యులు, రాకేష్ ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించారు, అనంతరం చిన్నారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అక్షరాభ్యాసం నిర్వహించారు, ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ రాజేశ్వరరావు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు నూతన అడ్మిషన్లను స్వీకరించారు, ఈ కార్యక్రమంలో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచ్ మందాల శారద, ఉప సర్పంచ్ నరేష్ నాయకులు ఈసారి శ్రీనివాస్,నాంపల్లి కరాస్పాండెంట్ రాజేశ్వరరావు ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా కె.సంపత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా కె.సంపత్ కుమార్ శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన అన్వేష్ కుమార్‌ను మంచిర్యాలకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంపత్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఆయన బాధ్యతలను చేపట్టారు.

## ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించిన మహోన్నతుడు నేతాజీ

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



జైహిందూ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించిన మహోన్నతుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. భారత స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని వేములవాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ బ్రిటీష్ పాలకులను ఎదురించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశ భక్తుడు నేతాజీ అని, బ్రిటీష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటీష్ వారిని గడగడలాడించిన భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు.

# పురపోరులో అధికార పార్టీ టికెట్ కోసం ఆశావాహుల హైరానా

అధిష్టానం మెప్పుకోసం నానా తిప్పలు

పార్టీ టికెట్ పై ఎవరి ధీమా వారిదే

మంథని ప్రభాతవార్త;



మున్సిపల్ ఎన్నికలకు గడువు సమీపించడంతో అధికార పార్టీ టికెట్ పైన పోటీ చేయడానికి అనేక మంది ఆశావాహులు ఉర్రూతలు ఊగుతున్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13 కౌన్సిలర్ స్థానాలకు గాను ఒక్కొక్క వార్డుకు 4 నుండి 5 మంది వరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ను ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించుకున్న వారు తప్పకుండా కౌన్సిలర్ గా గెలిచే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేసిన అభివృద్ధి పనులు తమను అవలీలగా గెలిపిస్తుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 1, 2, 4 వార్డులు ఎస్సీ ఎస్టీల కు రిజర్వు కాగా మిగిలినవి బీసీ లకు, జనరల్ కు కేటాయించారు. కాగా మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కి కేటాయించడంతో బీసీ జనరల్ స్థానాల్లో, జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు పోటీలో ఉండటానికి ఉత్సాహం చూపెడుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించు కోవడానికి అధిష్టాన వద్ద ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ప్రస్తుతం మంత్రి శ్రీధర్ బాబు దావోస్ పర్యటనలో ఉండటంతో ఆశావాహులు మంథని లోనే ఉంటూ టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ టికెట్ ఆశించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో వారిని సర్ది చెప్పేది అధిష్టానానికి కష్ట సాధ్యంగా మారింది. మరోవైపు కొన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ తమకు తప్ప వేరే వారికి రాదని వారు ప్రచారం సైతం ప్రారంభించారు. మరి కొంతమంది తమకు అధికార పార్టీ టికెట్ రాకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరి లో ఉంటానని ఆయా వార్డుల్లో చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నా తమను కాదని పార్టీ కొత్త వారికి అవకాశం ఇవ్వదని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి అప్పటి మున్సిపల్ చైర్మన్ ను పదవి నుండి దింపడంలో కీలకపాత్ర పోషించిన వారికి టికెట్టు మళ్లీ వస్తుందా రాదా అని చర్చ కొనసాగుతుంది. సంవత్సర క్రితం పార్టీలోకి వచ్చిన వారికి టికెట్ ఎలా ఇస్తారు అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో టికెట్ల సమస్య కొలిక్కి వచ్చే విధంగా అధిష్టానం పావులు కలపడానికి రంగం సిద్ధం చేసుకుంటుంది. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ నుండి టికెట్ ఆశించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో అధిష్టానానికి టికెట్టు కేటాయింపులో తలనొప్పిగా మారింది.

# మంథని మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి

మంథని ప్రభాతవార్త;

త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల లో మంథనిలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు కృషి చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో రామ్ రెడ్డి కాంప్లెక్స్ లో నిర్వహించిన మున్సిపల్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపల్ లో అని వార్డ్ లలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్త పని చెయ్యాలి, కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం ప్రజలు తెలియజేస్తు, అమలు కానీ దొంగ హామీలు, ప్రజల కు వివరించాలి, కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలన్నారు. బడుగు బలహీన వర్గం ల అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని, అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షుడు



చంద్రుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా ఎన్నికల ఇన్చార్జి కొయ్యల ఏమజి, మంథని ఎన్నికల ఇన్చార్జ్ అర్జునరావు, మంథని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సత్య ప్రకాష్, సీనియర్ నాయకుడు చల్ల నా రాయణరెడ్డి, మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, ప్రధాన కార్యదర్శి లు సామల అశోక్,ఎడ్ల సాగర్,కో కన్వీనర్ నాంపల్లి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జ ఒజ్జల మురళి,సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్,చిలువేరి సతీష్,బోయిని నారాయణ ,కోరబోయిన మల్లికార్జున్ పాల్గొన్నారు.

# మెగా పేరంట్ టీచర్ మీట్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరంట్ టీచర్ మీట్ శుక్రవారం జరిగింది. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జిఎల్ఎన్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల వారి పిల్లల పట్ల దృష్టి సారించాల్సిన అంశాలపై వివరించారు. అదేవిధంగా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు వారి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు జె.రాజేశం, శివదాస్, ఎన్.పూర్ణ చందర్, ఎవ్.వెంకట కృష్ణ రెడ్డి, ఎన్.లింగమూర్తి, కె.రుక్మా, ఎన్.జెరూష, ఇ.శ్రీనివాస్, పి.జయ, ఐ.బన్సీలాల్, డాక్టర్ జి.చంద్రమోళి, పి.సంపత్, డి.అశోక్, బి.రాజనర్సు తదితరులున్నారు.

# 7వ డివిజన్‌లో బిజెపి ప్రచారం ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



బిజెపి కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్‌లో శుక్రవారం ప్రచారాన్ని ప్రారంభించారు. కాలనీ పరిధిలోని 7 డివిజన్లలో బిజెపి అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు ఎస్‌కె పాషా, పొట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, ఐలవేని అనిల్ కుమార్, అంకం కుమార్, పొట్ల శశాంక్, ఆరెంద ఓదెలున్నారు.

# నివాళి అర్పించిన తెలంగాణ ఉద్యమకారులు

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు కదార కళాధర్ రెడ్డి మతికి సంతాపంగా తెలంగాణ ఉద్యమకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్యమకారుడు కళాధర్ రెడ్డి మతి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో పోతు జ్యోతి రెడ్డి, నూనె రాజేశం, చేలుకల జవహర్,కోరుకొప్పుల సదానందం, దేవా శీను, చిందం రాజేశ్వర్, కొండ సమ్మయ్య, ఆరెందల ప్రకాష్, తొగరి స్వామి, ఎండి.అభిబ్, కొవ్వూరి బానేష్ పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక జలపతి రెడ్డి సహాయ సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకుల అశోక్ సతీమణి రజిత గుండెపోటుతో మరణించినారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా,మాజీ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్,యూత్ కాంగ్రెస్ జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అమరగాని సాయి గౌడ్,మానుమండ్ల వేణు వీరు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంథని వార్త

# మంథని పుర పోరులో జనసేన పార్టీ

మంథని ప్రభాతవార్త;

త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథనిలో జనసేన పార్టీ నుండి అభ్యర్థులు బరిలో నిలువనున్నారు. ఇటీవల కాలంలో జనసేన వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొండగట్టు దేవస్థానానికి వచ్చిన సందర్భంగా మంథని ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు జనసేనాని కలిసి పురపాలక పోరులో బరిలో ఉంటామని దానికి అనుమతించాలని కోరగా పవన్ కళ్యాణ్ అందుకు అంగీకరించినట్లు తెలిసింది. దీనిలో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డులకు గాను పలు వార్డుల్లో జనసేన పార్టీ నుండి అభ్యర్థులు పోటీలో నిలువనున్నారు. పవన్ కళ్యాణ్ పార్టీగా పేరున జనసేన గుర్తు గాజు గ్లాసు కావటంతో ఓటర్లకు సునాయాసంగా గుర్తు తెలుస్తుందని భావిస్తున్నారు. దీనికోసం పలువురు ఆశావహులు జనసేన పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగ పరచుకోవాలి

మంథని ప్రభాతవార్త;



ప్రభుత్వ కళాశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సీ)ఉషా అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నడుస్తున్నాయన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, కాలానికి అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, యోగ, ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉదయం సాయంత్రం సమయంలో సైతం స్టడీ అవర్స్ చేపడుతున్నామన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటుకు వెళ్లే బదులు ప్రభుత్వ కళాశాలలో చదివిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కళాశాల నుండి గుండోజు శ్రీజ జిల్లాలో మొదటి స్థానం సాధించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులను వినియోగించుకొని విద్యార్థులు తమ సామర్థ్యాలకు మెరుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, సబిత, మోనిక, సురేష్ , దీపారాణి సిబ్బంది అనసూయ, ప్రభాకర్ పాల్గొన్నారు

# కాకతీయ హై స్కూల్ ఘనంగా అక్షరాభ్యాసం

**మంథని రూరల్ ప్రభాతవార్త;**వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా చిన్న పిల్లలకు అక్షర శ్రీకార కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యాప్రదాయని చదువుల తల్లి సరస్వతికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము వసంత పంచమి రోజున సరస్వతి పుట్టినరోజు కావడం వల్ల పిల్లలందరూ అక్షరాభ్యాసం చేయించుకోవడం వల్ల సరస్వతి మాత అనుగ్రహం కలుగుతుందని, పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షిస్తూ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి. స్రవంతి, పావని, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఆకస్మిక తనిఖీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజా గౌడ్ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు, సమ్మక్క సారక్క గద్దెల ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలోని స్టోర్ రూమ్, టీకా కేంన్ద్ర ను పరిశీలించారు.వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్, టీకాలు రికార్డులను పరిశీలించారు.ప్రసూతి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు పాఠశాలలోని వంటగది,పాఠశాలల గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మేను పరేసించారు విద్యా బోధన విధానం, హాజరు శాతం , రెమెడియల్ క్లాసుల నిర్వహణ విద్యార్తినిల ఆరోగ్యం, శుభ్రత అంశాలపై పలు సూచనలు చేశారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. పాఠశాలలో అందిస్తున్న బోజన వసతులు,విద్యా బోధన పై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. చిలువకోడూరులో సమ్మక్క సారక్క గద్దెలను పరిశీలించారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ ఇబ్బందులు తప్పకుండా చూడాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ఆలస్యం పై కారణాలు అడిగి తెలుసుకున్నారు నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు, వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, చిలువకోడూర్ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్, పంచాయతీ కార్యదర్శులు రవిరాజ్, రాజిరెడ్డి,కేజీబీవీ ఎస్ వో పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ అష్టభుజ ఆలయ గర్భగుడి నిర్మాణ ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ కాలభైరవ అష్టభుజ దుర్గా ఆలయ గర్భగుడి నిర్మాణాన్ని శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణతో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పండితులు 108 ఇటుకలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులచే ఒక్కో ఇటుకను గర్భగుడికి అందించి నిర్మాణాన్నీ ప్రారంభించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

ధర్మపురి,ప్రభాతవార్త:

విద్యార్థుల చదువు పట్ల కేవలం అధ్యాపకులదే బాధ్యత కాకుండా, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రత్యేక దృష్టి సారించాలని ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శైలజ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫైనల్ పరీక్షలు వచ్చే నెల నుండి ప్రారంభం అవుతాయని, విద్యార్థులు మరింత శ్రద్ధతో చదవాలని సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు సైతం పిల్లల్ని చదివించే విషయంలో కొంత సమయాన్ని వారి కోసం కేటాయించాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి రూ.8 లక్షలు నిధులు మంజూరయ్యాయని, వాటినుండి రూ.2.50 లక్షలు నిధులు విడుదల అయినట్టు పేర్కొన్నారు. విడుదల కాగా, అట్టి నిధుల నుండి ల్యాబ్ కు సంబంధించిన పరికరాలను కొనుగోలు చేయడం,కళాశాల అభివృద్ధి కోసం వినియోగించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామయ్య , అధ్యాపకులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్



**గొల్లపల్లి, ప్రభాతవార్త:** జూనియర్ కళాశాల విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను తల్లిదండ్రులు ఇంటివద్ద చదువుకునేలా ప్రోత్సహించాలని ఇంటర్ బోర్డు విద్యార్థుల కోసం కళాశాలలో టీవీ ప్యానెల్స్ ఆన్లైన్ బోధన పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాయని ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల హాజరు మరియు వివిధ సబ్జెక్టులలో మార్కుల ను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. జూనియర్ కళాశాలలో చదివి ఉద్యోగాలు పొందిన, ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు సాధించిన పూర్వ విద్యార్థులను అధ్యాపకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, బాలరాజు, తిరుపతి, శ్రీనివాస్, రాంప్రసాద్, నాగలక్ష్మి, రాజు, రత్నాకర్, రాజ శేఖర్ ,రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా ప్రోత్సాహకం అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని శ్రీరాములపల్లిలోని ఎంపీపీ ఎస్ విద్యార్థులకు ముద్దం తిరుపతి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు వినోద్ గౌడ్ విద్యార్థులకు క్రీడా పోత్సాహకంగా 5 వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ ప్రోత్సాహకాలు అందించడం వలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఉన్నత చదువులు చదవడానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం వినోద్ గౌడ్ , సర్పంచ్ సల్లూరు శోభన్ గౌడ్, ఉపసర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు రేవల్లే సూర్య, పంచాయతీ కార్యదర్శి రాజ్ కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌కి ఆహ్వానం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మల్లాపూర్ మండల్ వెంకట్రావుపేట్ గ్రామం అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు శుక్ర వారం జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ చౌరస్తా వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా అధ్యక్షులు సామాజిక సమరసత చిట్ల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మ్మ, కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు పిహెచ్పి కోశాధికారి మామిడాల రాములు బొందుకూరి శ్రీనివాస్ శ్రీనివాస్ ఎడమల వెంకట్ రెడ్డి ఆర్ఎస్ఎస్ వీరన్న గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్ పెండెం గంగాధర్ చిలుక రాజన్న కేఆర్ కృష్ణ హైదరాబాద్ గాజోజు సంతోష్ కుమార్ సిరిపురం గంగారం రాపర్తి రవి తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో మెరిసిన బాలిక రిషిత రెడ్డి

-లాంగ్ జంప్ పోటీల్లో మెరిసిన రైతుబిడ్డ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన యువ రైతు గంద్ర మాధవ రెడ్డి సమత ల కూతురు గంద్ర రిషిత రెడ్డి గోపాల్ రావు పేట గ్రామంలోనీ ఆల్ఫోర్స్ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది.క్రీడల్లో చురుగ్గా పాల్గొంటున్న ఈ చిన్నారి ఈ నెల 17 18 తారీకులలో సబ్ జూనియర్ ఆదిలాబాద్ జిల్లా ప్రియదర్శని స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ అండర్12 కేటగిరి లాంగ్ జంప్ విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పథకం పొందింది. గెలుపుతో పాటుగా జాతీయస్థాయిలో జరిగే పోటీలకు కూడా రిషిత ఎంపికైంది. పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారి తర్ఫీ దు పొందింది.పెగడపల్లి గ్రామానికి చెందిన చిన్నారి జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక కావడం పట్ల స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, గ్రామ ప్రజలు చిన్నారి గంద్ర రిషిత రెడ్డి నీ అభినందించారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకల్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవమూర్తులను దేవస్థానం నుండి ఊరేగింపుగా ఇసుక స్తంభం వద్దకు తీసుకువచ్చి,మండపం పై ఆసీనులను చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వసంతాన్ని చల్లుకున్నారు. తదుపరి ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువెళ్లారు..భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్,దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

చదువుల తల్లి సరస్వతి దేవి జన్మద్నిన వసంత పంచమిని పురస్కరించుకొని మండలంలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ, ఎం జె పి బాలికల వసతి గృహం తో పాటు మండలంలోని రంగధాములపల్లి ప్రభుత్వ పాఠశాల,చందోలి, రాఘవపట్నం 1,4 వ , తిరుమలాపూర్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ముందుగా రాగపట్నం లోని సరస్వతి దేవి ఆలయం వద్ద అలాగే వివిధ గ్రామాలలో సరస్వతీ దేవి చిత్రపటం వద్ద విద్యార్థుల యొక్క పుస్తకాలు పలకలు ఉంచి ప్రత్యేక పూజల అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చందోలి, రాఘవపట్నం, తిరుమలాపూర్,రంగదామునిపల్లి, సర్పంచులు జక్కుల పావని, కాసారపు భవాని, కాష అంజలి, జెల్లా అఖిల, చెందోలి ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్, అంగన్వాడి సూపర్వైజర్ లు జానకి, జ్యోతి, కేజీబీవీ ఎస్ఓ పద్మ, ఎం జె పి బాలికల వసతి గృహం ప్రధానోపాధ్యాయురాలు సుస్మిత, అంగన్వాడి టీచర్లు సాయిని లక్ష్మి, రమాదేవి, స్వప్న, జల, హరిత, లాల్ బి, లలిత గ్రామపంచాయతీ కార్యదర్శులు నరేష్, వార్డు సభ్యులు కాళ్ల జమున,ఓబులాపురం లచ్చయ్య, పరిగెల నరేష్, ఆరేల్లి తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు పరిపాలన అంశాలపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అధికారులు పరిపాలన అంశాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిపాలన అంశాలపై అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి శాఖ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో ఉన్న ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల వద్ద అందుబాటులో ఉన్న ఇంట్రెస్ట్ ఫండ్స్ వివరాలను అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్ మెంట్ పెండింగ్ ప్రతిపాదనలు వారం రోజుల లోగా క్లియర్ చేయాలని అన్నారు. ప్రతి శాఖ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి ప్రతి శాఖ వివరాలను జనవరి 28 నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి సందేశాన్ని క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను షిఫ్ట్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ వెబ్సైట్లో ప్రతి శాఖకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ పీఠం కాంగ్రెస్‌దే

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ పీఠం ఈసారి కాంగ్రెస్‌దేనని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులయ్యి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు బిఆర్ఎస్ తాజా మాజీ కౌన్సెలర్ ఇల్లందుల కృష్ణమూర్తి రజనీతోపాటు కొత్తపల్లి శ్రీనివాస్ చంద్రకళ, అవునూరి రవికుమార్, వెళిశాల నవీన్, అవునూరి శ్రీకాంత్, 10వ వార్డుకి చెందిన బిజెపి నాయకులు అక్కపేల్లి సుజాత క్రాంతి, ముప్పిడి సమ్మయ్య, మెరుగు రవి, దూస సుధాకర్, మాడిట్టి రాము,ముప్పిడి సతీష్, ముప్పిడి సంపత్, ముప్పిడి చందు, మాడిట్టి ఉపేందర్, దూస శాంతి కుమార్, రేగుల రాజేష్,దాసరి శ్యాంసుందర్, ముప్పిడి లింగస్వామి, ముప్పిడి రాజ్, కుమార్, ముప్పిడి హరిప్రసాద్, ముప్పిడి రోహిణి, 5వ వార్డుకి చెందిన నాయకులు కోదాటి వెంకటేశ్వర రావు, కాంపల్లి కొమురయ్య, కాంపల్లి సందీప్ రాజు, కాంపల్లి అనిల్, ముప్పిడి భారతి, ముప్పిడి సమ్మయ్యతో పాటు 100 మంది వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వారు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నోగిళ్ళ మల్లయ్య కౌన్సిలర్లు, ఉప్పు రజిని, పైడా పద్మ, గుజ్జుల కుమార్, కటికనపల్లి రవికుమార్, ఉప్పు కష్ణమూర్తిసి, మందల సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

# వైద్యశాలకు అనారోగ్యం!

- సరిపడా వైద్యసిబ్బంది కరువు
- కంపు కొడుతున్న మరుగుదొడ్లు
- ఇబ్బంది పడుతున్న రోగులు

ప్రభాతవార్త కోనరావుపేట:




మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందడం లేదు. ఇందుకు ప్రధాన కారణం సరిపడా వైద్యసిబ్బంది లేకపోవడమే. మోలిక వసతులు మరుగుదొడ్లు శీతలావస్థలో చేరుకొని రోగులకు సిబ్బందికి ఇబ్బందిగా మారింది నిత్యం కొనరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు సుమారు 50 మందికి పైనే రోగులు వచ్చి వైద్యసేవలుపొందుతుంటారు. సరిపడా వైద్యసిబ్బంది లేక పేదలకు వైద్యం ఆలస్యం అవుతోంది. వైద్యశాల మెరుగైన పరికరాలు లేక రోగులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నారు మం డలంలోని 28 గ్రామాల ప్రజలు కుక్క కాటు పాముకాటు ఎలాంటి ప్రమాదాలు జరిగిన ఈ దవఖాన దిక్కు. ఇక్కడ ఎక్స్ రే సౌకర్యం లేకపోవడంతో రోడ్డు ప్రమాద క్షతగాత్రులను జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు సరిపడా వైద్యసిబ్బందిని నియ మించి.. వైద్యశాలను 8 పడకల ఆసుపత్రి నుండి 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని మెరుగైనసౌకర్యాలు కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.





### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి..

ఏఎన్ఎంలు స్టాఫ్ నర్స్ లు సూపర్వైజర్ ల కొరస్టాఫ్ నర్సులు లేక ఆయేషా సిబ్బంది ఫార్మసిస్టులు స్టాఫ్ నర్స్ వ్యవహారాలు చేస్తున్నారు వైద్యశాలకు మోలిక వసతులు కరువు కంపు కొడుతున్న మరుగుదొడ్లు నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్న రోగులు సిబ్బంది మరుగుదొడ్ల మరమ్మత్తు లేక ఇబ్బంది పడుతున్నారు

### మెరుగైన సదుపాయం కరువు ..

ఎక్స్ రే సౌకర్యం లేదు..ప్రస్తుతం ఆసుపత్రిలో సాధారణ వైద్యసేవలే అందిస్తున్నారు. ల్యాబ్లో లో వైద్యపరీక్షలు చేసి మందులు అందిస్తున్నారు. కానీ ఎక్స్ రే కోసం ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తున్నారు.రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకే వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారు. వైద్యసిబ్బంది సైతం స్థానికంగా ఉండటం లేదు. అప్పట్లో గర్భిణులకు ప్రసవాలు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేసేవారు కానీ ప్రస్తుతం చేయడంలేదు. గుండెపోటు ప్రమాదాలు జరిగితే వైద్యం చేయలేని పరిస్థితినెలకొందిగర్భిణులను,క్షతగాత్రులను జిల్లా ఏరియా ఆసుపత్రి వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రులకుతీసుకెళ్తున్నారుఆసుపత్రికి వెళ్లే వరకు దేవుడిపైనే భారం వేయాల్సిందే24 గంటల వైద్యం అందించాలి..సీజనల్ వ్యాధులకు వైద్యం అందడం లేదు. వైద్యసిబ్బంది స్థానికంగా ఉండేలా ఏర్పాట్లు చేసి.. 24 గంటలు వైద్యం అందించాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైతును రాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేవారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, సన్నవడ్లకు బోనస్, అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటల కొనుగోలు చేస్తుందని అన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మిరాజం తదితరులున్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉండదు

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు జైలుకు వెళ్లడం ఖాయం
- రాష్ట్రంలో బిజెపి మున్సిపల్ అత్యధిక స్థానాలు గెలుస్తుం
- కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఇబ్బందుల గురిచేయడం సరికాదు
- ఎన్నికల సమయం కాకపోతే ఇంటికి వెళ్లి పరామర్శించేవాడిని

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని ఆ పార్టీ నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని పీఎంఆర్ వసతి గృహంలో శుక్రవారం నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి నిజాయితీపరుడు అయితే బిఆర్ఎస్ లీడర్లు జైల్లో పెడతారని అన్నారురానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులే ఉండరని, ఉన్న లీడర్లు జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారుసీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగా ఉంటాడో లేక ప్యాకేజీలకు లొంగుతాడో వేచి చూడాలని అన్నారు.కేటీఆర్ డ్రగ్ పెడ్లర్.. డ్రగ్స్ తీసుకుంటాడు.. ఆయనపై డ్రగ్స్ వినియోగం, రవాణా కేసులు పెట్టాలి అన్నారుడ్రగ్స్ తీసుకునే వాళ్లకు కూడా క్యారెక్టర్ ఉంటుందా ఎన్నిసార్ల విచారించిన ఏమీ కాదు అన్నారుగత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిన మాట వాస్తవం నా ఫోన్ కూడా ట్యాప్ చేశారు.ప్రతి ఒక్కరిని విచారించి నిజానిజాలు వెలికి తీయాలని పేర్కొన్నారుజగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియదు నాకెలా ఎలా తెలుస్తుంది అన్నారు. రాష్టంలో జగిత్యాల రాజకీయం విచిత్రంగా ఉందని ఎవరు ఏ పార్టీలో ఉంటారు ఎవరు ఏ ఫ్లెక్స లలో ఫోటోలు పెడతారు తెలియడం లేదని జగిత్యాల రాజకీయం విచిత్రంగా ఉందని పేర్కొన్నారుగతంలో ఎమ్మెల్యే నన్ను కలిసింది అడ్మినిస్ట్రేషన్ పరంగానే.. ఆర్గనైజేషన్ పరంగా కాదు అని అన్నారు. అడ్మినిస్ట్రేషన్ పరంగా అభివృద్ధికి నిధులు కొరకై నాతో ఢిల్లీ వచ్చి ఫోటోలు దిగామని తప్ప ఎలాంటి విషయాలు లేవని పేర్కొన్నారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాకు తండ్రితో సమానం.. ఆయన పట్ల కాంగ్రెస్ హై కమాండ్ తీరు బాధాకరం ఈ వయసులో తనను ఇబ్బందులకు గురి చేయవద్దని పేర్కొన్నారుమున్సిపల్ ఎన్నికలు లేకపోతే నేనే స్వయంగా వెళ్లి జీవన్ రెడ్డి ని పరామర్శించేవాడిని అన్నారు.ఇప్పుడు వెళితే బాగుండదని అందుకే వెళ్లడం లేదని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి నిజాంబాద్ పార్లమెంటు నుండి పోటీ చేసినప్పుడు నిజాంబాద్ నుండి కాకుండా కరీంనగర్ నుండి చేస్తే బాగుంటదని అనుకున్నా కానీ అతనిపై ఎలాంటి విమర్శలు చేయలేదని పేర్కొన్నారుసీఎం రేవంత్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో అని నల్గొండ, ఖమ్మం కాంగ్రెస్ నాయకుల్లో అయోమయం ఉంది అన్నారు రేవంత్ కాంగ్రెస్ లో ఉంది టీడీపీ కార్యకర్తలకు బి ఆర్ ఎస్ జెండా గద్దె లు కూల్చమని చెప్తున్నాడు అతను ఏ పార్టీకి సపోర్టుగా ఉన్నాడో తెలియడం లేదని పేర్కొన్నారుఇక్కడ ఉన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ కూడా ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కావట్లేదు అవసరాలకు పార్టీలు మారడం ఇబ్బంది పెట్టడం సరికాదు అన్నారు రానున్న మున్సిపల్ ఎన్నికలు బీజేపీ కి మంచి అవకాశం ఉన్నదని కష్టపడితే విజయం సాధించవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ,మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి,జిల్లా ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్,రాయికల్ మున్సిపల్ ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి, ధర్మపురి మున్సిపల్ ఇంచార్జ్ బల్మూరు వనిత,జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, వడ్డేపల్లి శ్రీనివాస్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,నాయకులు పైడిపల్లి సత్యనారాయణ రావు, వైద్యులు రఘు,కన్నం అంజన్న,పిల్లి శ్రీనివాస్ మరియు జిల్లా మండల పదాధికారులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలి తీవ్రతతో గుండెపోటు ప్రమాదం

### అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల, ప్రభాతవార్త :




చలి తీవ్రతతో రక్తం చిక్కబడి, నరాలు కుంచించుకపోయి గుండెపై ఒత్తిడి పెరగడం కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని, చలికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెడికవర్ వైద్యులు పబ్బ అనీష్ తెలిపారు. శుక్రవారం కోరుట్లలోని ఇస్తా హోటల్‌లో చలికాలం సీజన్‌లో వచ్చే గుండె జబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మిగతా సీజన్‌ల కంటే చలికాలంలో నీళ్లు తక్కువగా తాగడం వల్ల రక్తం చిక్కబడడం, ఆస్తమా, స్మోకింగ్ ఊపిరితిత్తుల దారులు మూసుకుపోవడం, ఆల్కహాల్ తీసుకోవడం కారణంగా గుండెపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. అదే విధంగా రక్తం చిక్కబడడం, రక్తసరఫరాలో ఇబ్బందుల వల్ల గుండెకు ఆక్సిజన్ అందక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందన్నారు. గుండె వ్యాధిగ్రస్తులు ప్రమాదకర చలిలో బయటకు వెళ్లకూడదని సూచించారు. షుగర్, కిడ్నీ, బీపీ, కేన్సర్, టీబీ వ్యాదితో బాధపడే వారు మరింత జాగ్రత్తగా ఉంటూ తగినంత నీరు తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి మాతాలయంలో వసంత పంచమి వేడుకలు

### 94 మంది చిన్నారులకు అక్షరాభాస్యం

కోరుట్ల, ప్రభాతవార్త :



వసంత పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతీమాత ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ గారి వైదిక నిర్వహణలో ఉదయం అమ్మ వారి మూలవిరాట్టుకు పంచామృతాలతో చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 94 మంది చిన్నారులకు అక్షరాభాస్యాలు, విజయ కంకణధారణ, పుస్తక పూజ నిర్వహించారు. సరస్వతీమాత జన్మ నక్షత్రమైన వసంత పంచమి రోజున నూతనంగా ఏ మంచి పని చేసిన ఫలితం అధికంగా ఉంటుందన్నారు. వసంత పంచమి ఉత్సవదాతగా పిన్నంశెట్టి శ్రీనివాస్‌జ్యోతిర్మయి వ్యవహరించగా, విచ్చేసిన చిన్నారులు, మాతలు, భక్తులు పులిహోర ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామి, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి, తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, సాయిరాం గోపాల్, శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, చలిగంటి వినోద్, అల్వాల శ్రీనివాస్, రాచమడుగు శ్రీనివాస్ రావు, ఎన్నమనేని వెంకటేశ్వర్రావు, కల్లూరి సాయి పాల్గొన్నారు.



## మున్సిపల్ పై బిజెపి జెండా ఎగరేసేందుకు పని చేయాలి

### కోరుట్ల బీజేపీలో భారీ చేరికలు

కోరుట్ల, ప్రభాతవార్త :



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోట్ల మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలంతా కంకణబద్ధులై పని చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి అన్నారు. కోరుట్ల పట్టణం లోని డాక్టర్ అనూప్ రావు స్వగృహం లో ఎంపి అర్వింద్ పట్టణ ప్రముఖులు అల్లాడి ప్రవీణ్, మచ్చ శేఖర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రేగుంట మహీంద్ర లతో పాటు పెద్ద సంఖ్యలో పట్టణ యువకులు బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో పోటీ చేసే బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఓటు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు, ఏలేటి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శ్రావణి, డాక్టర్ అనూప్ రావు, మాజీ కౌన్సిలర్స్ పెండం గణేష్, మాడవేణి నరేష్, కస్తూరి లక్ష్మీ మ్మనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, గిన్నెల శ్రీకాంత్, సుదవేణి మహేష్, ఇందూరి సత్యం, జక్కుల జగదీశ్వర్, ఉరుమాండ్ల చరణ్, బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీ శివమార్కండేయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని శ్రీ శివమార్కండేయ కోటినవ దుర్గ దేవాలయ 22 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 108 జంటలతో మహాలింగార్చన, మృత్తిక లింగాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ వైదిక నిర్వహణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివుడిని ఆరాధించే అత్యంత శక్తివంతమైన, విశిష్టమైన పూజా విధానాలలో మహాలింగార్చన ఒకటన్నారు. సాధారణంగా దేవాలయానికి వెళ్లి లింగాన్ని పూజిస్తాం కానీ మహాలింగార్చనలో 365 మట్టితో చేసిన మృత్తిక లింగాలు మహాశివలింగాకృతిలో అమర్చి పూజిస్తారన్నారు. దీనివల్ల ఏకకాలంలో కోటిలింగాలను పూజించిన పుణ్యం లభిస్తుందని, జాతకంలో ఉన్న శనిదోషాలు, కుజదోషాలు, రాహుకేతువుల వల్ల కలిగే ఇబ్బందులు తొలడానికి మహాలింగార్చన ఒక అద్భుతమైన మార్గమన్నారు. అనారోగ్యంతో బాధపడే వారికి ఈ మహాలింగార్చన ఒక సంజీవని వంటిదన్నారు. అనంతరం ఆలయంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు కార్యవర్గం, ఆలయ కమిటీ చైర్మన్, కార్యవర్గం, పద్మశాలి యువత అధ్యక్షులు, కార్యవర్గం, పోపా, వయోవృద్ధుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## గడి పాఠశాల తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాము

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



విద్యార్థుల సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఈవో కె. రాము అన్నారు. పట్టణంలోని కల్లూరు రోడ్డులోని గడి యస్ఆర్ ఎస్పి క్యాంప్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రాము శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతులను పరిశీలించిన ఆయన, విద్యార్థుల హాజరు, బోధనా విధానం, తరగతి గది వాతావరణం, బోధనకు ఉపయోగిస్తున్న బోధనాసాధనాలు తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల సాధనను దగ్గరుండి వీక్షి ంచి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కనీస అభ్యాస సామర్థ్యాలు తప్పనిసరిగా సాధించాలని, చదువు పట్ల ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థిని గుర్తించి వారి బలహీనతలను తెలుసుకుని, వ్యక్తిగతంగా మార్గనిర్దేశం చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు, విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ. చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, రాజ్ కుమార్, ధనలక్షి ్మ, సుమలత, సరస్వతి, భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెంలో ఘనంగా వసంత పంచమి - అక్షరాభ్యాస మహోత్సవం



భీమారం, ప్రభాతవార్త :

వసంత పంచమి సందర్భంగా భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్, తుకారం విద్యాలయాల్లో అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాలుగు సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ జగదీశ్వర్ దాసరి పాల్గొని పిల్లల ఆయురారోగ్యాలు, విద్యాభివృద్ధి కోసం ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కళాశాలవిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక, తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్నో లక్షలు వెచ్చించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ల అభివృద్ధికై పాటు పడుతుందన్నారు. కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు, డిజిటల్ బోర్డులు ఏర్పాటు, ప్రభుత్వ కళాశాల పిల్లలు ఐఐటి, నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పెంచడం విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడడం అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులటూ పాటు అధ్యాపకులు గుర్రాల సాయి కృష్ణ, రాంబాబు, అనీష్ రాజు, ప్రసాద్, అరుణ్, మల్లీశ్వరి, నాగేశ్వరి, లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

**జ్ఞాన సరస్వతి ఆలయంలో పోటెత్తిన భక్తులు చిన్నారులకు అక్షర శ్రీకారం**

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు వసంత పంచమి సందర్భంగా జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధానంలో వేద పండితులు చిన్నారులకు అక్షర శ్రీకారం చుట్టారు ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు నిర్వహించారు అనంతరం బృందాల వారీగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు చొప్పదండి పట్టణంతో పాటు పలు జిల్లాల నుండి భక్తులు సందర్శించి అక్షరాభ్యాసాలను చేసుకున్నారు భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి అర్చన చేసి ఆశీర్వచనాలను అందజేశారు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు

## ఈనెల 24 వరకు దరఖాస్తుల స్వీకరణ

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులు ఈనెల 24వరకు దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు సూచించారు ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఈనెల 24 న సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధిష్టానం వార్డుల వారీగా టికెట్లను కేటాయిస్తుందని పేర్కొన్నారు ఈ అవకాశాన్ని పోటీ చేస్తే ఆశావాహులు వినియోగించుకోవాలని కోరారు

## మానవత్వం చాటుకున్న కొట్టే అశోక్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన కళ్యాణపు లహరి తండ్రిసిరిసిల్లలో గత కొద్ది రోజుల కిందట మరణించడంతో చొప్పదండి మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ స్పందించి ఆ కుటుంబానికి చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు సిరిసిల్లలో వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి,గోదార్చి తన వంతు సహాయంగా రెండు బియ్యం బ్యాగులను ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలూరి ప్రసాద్ మైనార్టీ మండల్ అధ్యక్షుడు ఎండి జహంగీర్ కళ్యాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ మదర్ తెరిసా విద్యార్థుల ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు వసంత పంచమి సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయాన్ని వారు సందర్శించగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు విద్యార్థులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## అక్షయ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి నువ్వు మాట్లాడుతూ చదువుకు మూల కారణం అమ్మవారి అనుగ్రహం అని విద్యార్థులకు అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల/ ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, శుక్రవారం సాయంత్రం మల్యాల మండలం ముత్యంపేట లో జరిగిన కార్యక్రమం లో 56 మంది కళ్యాణ లక్ష్మి ౣ షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ,851000 విలువ చేసే చెక్కులను అందజేశారు, అంతేకాకుండా మల్యాల కొడిమ్యాల మండలాల లో చెందిన కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ,250000 వేల చొప్పున 15 లక్షల ప్రోత్సాహక చెక్కులను కూడా అందించారు, గత నెలలో రమణ పేట గ్రామంలో గొర్రెలు చనిపోగా వారి కుటుంబాలకు 20 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు, అదేవిధంగా తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాముకి వికలాంగుల సంక్షేమ శాఖ అందించిన టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని కూడా ఎమ్మెల్యే అందించారు, కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## ఆదానీ సిమెంట్ ఆధ్వర్యంలో పలకల వితరణ

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా ఆదాని సిమెంట్, ఏజెన్సీ గౌరీ శంకర్ కుమార్ ఆధ్వర్యంలో పలకలను పెన్నులను వితరణగా అందజేశారు వసంత పంచమి సందర్భంగా వందలాదిమంది దర్శనానికి వచ్చి చిన్నారులకు అక్షర శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఆదాని సిమెంట్ ఆధ్వర్యంలో వచ్చిన చిన్నారులకు పూజ సామాన్లను పలకలను వితరణగా అందజేశారు అనంతరము ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ శ్రీ భాష్యం నవీన్ కుమార్ ఆదాని కి పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆదానీ సిమెంట్ డీలర్లకు మద్దతుగా సంస్థ ఈ వేడుకలను నిర్వహించింది. ఈ వేడుకల్లో ఆదానీ సిమెంట్ అధికారులైన జి. శివకుమార్ (సీనియర్ టెక్నికల్ ఇంజనీర్), శివ ప్రసాద్, సాయి కృష్ణ, అక్రముద్దీన్ ,సుశాంక్ (సేల్స్ ఎగ్జిక్యూటివ్) పాల్గొని సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, ఆలయ పూజారి సింహాచలం జగన్ మోహన్, గీత విద్యాలయం పాఠశాల కారస్పాండెంట్ ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సిద్ధార్థ స్కూల్లో వసంత పంచమి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోనిసిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహం ముందు కొబ్బరికాయ కొట్టి, పుష్పమాల అలంకరించి, పూజను నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఏటా మాగశుద్ధ పంచమి రోజున జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతి దేవి జన్మించిన రోజని ఆ చదువుల తల్లి దీవెనలు విద్యార్థులందరూ తప్పకుండా తీసుకోవాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో చక్కని చదువు అలవడి జ్ఞానాభివృద్ధి కలుగుతుందని సూచించారు. అనంతరం విద్యార్థులందరూ వరుసగా ఆ సరస్వతీ మాత తమ పుస్తకాల నుంచి నమస్కరించి, దీవెనలు అందుకున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కార్లమార్క్స్ కాలనీలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ !! భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కసారి మనం ఆలోచన చేయాలి ఓటు కు ఉండే ప్రాముఖ్యత మీరు గుర్తించాలి, దాని కొనసాగించాలి. ఇక్కడ ఉండే సింగరేణి కార్మికులు ఆ రోజు బొగ్గు బావులు వస్తున్నాయి అని గ్రామాల నుండి ఉపాధి కోసం వలస వచ్చి ప్రభుత్వ భూములో ఇళ్ళుకట్టుకుని ఉన్న వాళ్ళకి తెలుసు భూపాలపల్లి ఎట్లా ఉండే ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గమనిస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత మార్పు మనం చూస్తున్నాం. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు హన్మకొండ నుండి భూపాలపల్లికి రావాలంటే పెద్ద పెద్ద బొందలు ఉన్న రోడ్లు ఉండే... మరీ ఆ రోడ్డే అలా ఉంటే మన భూపాలపల్లి పరిస్థితి ఏంటో ఒక్కసారి ఉహించుకోండి. నేను బస్సులో, కారులో నేను వస్తుంటే సార్ ఇగో మా రోడ్లు అని ప్రజలు చూపెడుతుండే. భూపాలపల్లిని సరిగ్గా అభివృద్ధి చేయాలని ఆలోచన చేసి గ్రామ పంచాయతీ గా ఉన్న భూపాలపల్లిని నగర పంచాయతీ చేసి కొన్ని గ్రామాలను భూపాలపల్లి లో కలిపి మున్సిపాలిటీ చేయడం జరిగింది. దాని వల్ల భూపాలపల్లి ఒక్క జిల్లా స్థాయికి ఎదిగింది. జిల్లా కేంద్రం అయిన భూపాలపల్లి పై ఎందుకో రేవంత్ రెడ్డి కి కళ్ళు మండుతున్నాయి. ఇన్ని జిల్లాలు అవసరం లేదని మేడారంలో మంత్రివర్గ సమావేశం పెట్టి జిల్లాలను కుదించేందుకు ఒక్క కమిటీ ఏర్పాటు చేసిన జిల్లాల్ని తొలగించే దాంట్లో మొదటి జిల్లా భూపాలపల్లి అనే విదంగా చేసిండు. ముఖ్యమంత్రికి పరిపాలన చేసే శక్తి లేదు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే ధైర్యం లేదు. ఇప్పటి వరకు ఒక్క హామీ అయిన అమలైందా ప్రజలు గమనించాలి, ఆలోచించాలి. ఈ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అంట మీ అమూల్యమైన ఓటు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.



## అబ్బాపూర్‌లో మంత్రి అడ్లూరి చిత్రపటానికి పాలాభిషేకం

సమ్మక్క జాతర అభివృద్ధికి రూ. 2 లక్షల నిధులు మంజూరు

మంత్రి తక్షణ స్పందనపై జాతర కమిటీ హర్షం

విన్నపమే ఆలస్యం.. నిధుల కేటాయింపు అభినందనీయం

జూలపల్లి,ప్రభాతవార్త:



అబ్బాపూర్ గ్రామ పరిధిలోని సమ్మక్కసారక్క జాతర కమిటీ సభ్యులు శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు.త్వరలో జరగనున్న సమ్మక్కసారక్క జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో కరెంటు పోల్స్, వైరింగ్ అలాగే ప్రహరీ గోడ నిర్మించాలని కమిటీ సభ్యులు మంత్రిని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి,విద్యుత్ పనుల కోసం తక్షణమే రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.తమ విన్నపాన్ని మన్నించి వెంటనే నిధులు కేటాయించినందుకు గాను,సమ్మక్కసారక్క జాతర కమిటీ చైర్మన్,సభ్యులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భక్తుల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ అమురజి మమతరాజ్ కుమార్, జాతర కమిటీ చైర్మన్ పసూనూటి శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు టేక్కం రవి,శేరి నర్సింగం, ముఖ్య నాయకులు గన్ను రాజు,జంగిలి లచ్చయ్య,నౌండ్ల ప్రవీణ్,గాండ్ల రామారావు,బొమ్మనవేని కొమురయ్య,గోడిశెల ధర్మయ్య,అరకొల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల జూనియర్ కళాశాలకు రూ.14.10 లక్షల నిధులు

పేరెంట్స్ కమిటీ సమావేశంలో ప్రిన్సిపాల్ వేణు




**కొడిమ్యాల, ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం ప్రిన్సిపాల్ వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ కమిషనర్ ద్వారా కళాశాలకు రూ.14 లక్షల 10 వేల స్పెషల్ ఫండ్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో కళాశాలలో పలు మైనర్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. విద్యార్థులు ఇంటివద్ద క్రమశిక్షణతో చదివేలా తల్లిదండ్రులు సహకరించాలని, ఈ విద్యాసంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇదే కళాశాలలో చదివి నేడు గ్రామ సర్పంచ్‌గా ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి మెరిట్ సాధించాలంటే అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహాయ సహకారాలతో కొడిమ్యాల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 30 నాటికి వంద శాతం ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండ్ చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 30నాటికి వంద శాతం జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ ప్రాంతాలలో 1406, రూరల్ ప్రాంతాల్లో 967 పెండింగ్ ఉన్నాయని, మొత్తం జిల్లాలో 2373 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని,జనవరి 30 నాటికి ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో, భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర, బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే, శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం, శుక్రవారం 4వ రోజుకు చేరింది. బ్రహ్మశ్రీ భాస్కర శర్మ శివ మహా పురాణంలోని, అనేక ఘట్టాలను, ఎంతో హృద్యంగా వివరిస్తుంటే శ్రోతలు అంతకన్నా భక్తిశ్రద్ధలతో ప్రవచనాలు వింటున్నారు. లోకంలో సంగీత విద్వాంసులు ఇద్దరే ఉన్నారని అందులో నారదుడు, తంబురుడు ఇద్దరు మాత్రమేనని తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు. అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో 40 మంది సత్యసాయి సేవా సమితి సభ్యులు సేవలందించారు. దాదాపు వెయ్యి మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, దేవాలయ ట్రస్ట్ సభ్యులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను ఇంట్లోనుంచి గెంటేసిన కొడుకు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా వెల్కటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన బద్దం అనంత రెడ్డి( 80),చంద్రమ్మ (75)అనే వృద్ధ తల్లి దండ్రుల ను కొడుకు కృష్ణా రెడ్డి ఇంట్లోంచి కొట్టి గెంటి వేయగ జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను అశ్రయించారు. కాగా శుక్రవారం ఆ వృద్ధ తండ్రి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో తన గోడు విలేకరుల కు వినిపించారు.తన కొడుకు కు 5 ఎకరాలు ఇచ్చినప్పటికీ, ఇంకా మిగిలిన తన పేరిట పట్టా ఉన్న 4 ఎకరాల 35 గుంటలు, తన భార్య పేరిట పట్టా ఉన్న 1 ఎకరం 38 గుంటల భూమిని సైతం బలవంతం గా కొట్టి పాస్ బుక్ గుంజుకొని బ్యాంక్ లో మార్టిగేజ్ చేయించి అప్పు తీసుకొని తల్లి అనారోగ్యం తో ఉన్నప్పటికీ తల్లి దండ్రుల మైన మమ్మల్ని బలవంతం గా చంపుతామని కొట్టుతూ ఇంట్లోంచి బయట కు గెంటి వేషాడని ఆ తండ్రి రోదించాడు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆ కొడుకు కు ఫోన్ చేసినా స్పందించక పోవడం తో ఆర్డీవో కార్యాలయం ఏ వో. రవికాంత్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. తన కొడుకుతో ప్రాణ భయం ఉందని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ తండ్రి విలేకరుల ముందు రోదిస్తూ చెప్పాడు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నాయిని సంజీవ రావు తదితరులున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్‌రావుపేట గ్రామంలో శుక్రవారం రోజున అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్యాల అనసూర్య, ఉప సర్పంచ్ పునుగోటి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొని పిల్లలకు స్వయంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు విద్యే పునాదని, అంగన్వాడి స్థాయిలోనే పిల్లలకు సరైన పోషణతో పాటు విద్యాభ్యాసానికి అలవాటు చేయడం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీల ద్వారా పేద కుటుంబాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుంటూరి లత, పడిగెల శిరీష, దన్నపునేని లత, అంగన్వాడి టీచర్లు రాజమణి, సుశీల, ఆయాలు, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిర్మలాపూర్ పోలు రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆకునూరి మల్లయ్యతో పాటు చిన్నారులు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 3,4వార్డులలో 35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులను అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగిత్యాల కు అత్యధిక నిధులు మంజూరు..ప్రభుత్వం ఏర్పడ్డ 12 రోజుల తరవాత ముఖ్యమంత్రి గారిని కలిసి జగిత్యాల అభివృద్ధికి వినతి పత్రాన్ని అందజేయటం జరిగింది.జగిత్యాల పట్టణ మోలిక సదుపాయాలు ,పారిశుధ్యం రోడ్ల వెడల్పు కు అధిక ప్రాధాన్యం.యావర్ రోడ్డు విస్తరణ నా ముక్య ధ్యేయం. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మవద్దు.పట్టణంలో అన్ని వార్డుల్లో తనకు మెజార్టీ వచ్చింది.ప్రజలకు జగిత్యాల అభివ్రుద్ధి చేసి వారి రుణం తీర్చుకుంట...ప్రతి వార్డులో 1 కోటి పైగా నిధులతో అభివృద్ధి పనులు .జగిత్యాల లో ఎక్కడ చూసినా అభివ్రుద్ధి పనులు జరుగుతున్నాయి.కొందరు కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు....సమాజ సేవ తో రాజకీయాలకు వచ్చావిస్రృతంగా సేవ చేయటానికి రాజకీయాల్లో ఉన్నాను.రాయికల్ పట్టణంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో శనివారం 7కోట్ల 20 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ. బీట్ బజార్ మార్కెట్ విషయంలో ఆగం ఆగం చేసిన సీనియర్ నాయకులు ధరూర్ చల్గల్ బైపాస్ రోడ్డు వేసి రైల్వే గేట్ పెట్టడం తో 10 ఏండ్లు నిరుపయోగంగా ఉంది,నా కృషి తో కవిత సహకారం తో ఉపయోగంలోకి వచ్చింది.ఇందిరమ్మ ఇళ్ల పరిస్తితి చెప్పాల్సిన పని లేదు.ఇలా అనేకం ఉన్నాయి.బీట్ బజార్ కాంట్రాక్టర్ కు ఇప్పటి వరకు 9కోట్ల బకాయిలు ఉన్నాయి.కాంట్రాక్టర్ లు పని చేసే స్థితిలో లేరు.నా కుటుంబం ఆర్థిక పరిస్థితి జగిత్యాల ప్రజలు అందరికీ తెలుసు...విమర్శించే నాయకులు తెలిసిన కాంట్రాక్టర్ ద్వారా టెండర్ వేయించాలి ప్రజల పక్షాన పనులు పూర్తి చేయించాలని కోరుతున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు క్యాదసు నవీన్ రంగు మహేష్ ఈశ్వర్ మతీన్ ప్రసాద్ గౌడ్ రాములు అశోక్ ఏ ఈ అనిల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఉదయ్ పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ బహుమతి సాధించిన కడకుంట్ల అభయ్ రాజ్

రాయికల్ ప్రభాతవార్త:



ఐదు రోజులుగా ఈ నెల 19 నుంచి 23 వరకు సంగారెడ్డి జిల్లాలోని గాడియం పాఠశాలలో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి ్మ తదితరులు అభినందించారు.

## నిధులు మంజూరు చేయాలని పద్మశాలి సేవా సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని, జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య ని కలిసిన జగిత్యాల పద్మశాలి సేవా సంఘం సభ్యులు. జగిత్యాల పట్టణంలో పద్మశాలి సేవా సంఘం అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మరియు పద్మశాలి విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టల్, సంఘానికి కళ్యాణ మండపం స్థలం మరియు అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రాన్ని అందజేశారు. నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమాం

## ఘనంగా మాతృ వృక్షం వసంత పంచమి వేడుకలు




**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల జగిత్యాల లో శుక్రవారం రోజున మాతృ వృక్షం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకొని, ప్రతి జీవరాశిని గౌరవిస్తూ వాటిని కాపాడాలని తెలిపారు. వృక్షాలను సంరక్షించినట్లైతే బావి తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చునని తెలిపారు. మానవ మనుగడకు కారణమైన వృక్ష ,జంతు జాతులను సంరక్షిస్తూ ప్రకృతిని కాపాడాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న రావి చెట్టును మాతృ చెట్టుగా ప్రకటించారు. విద్యార్థులచే పుడమి తల్లి పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఆడెపు శ్రీనివాస్, గోవర్ధన్, సురేందర్ ,శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ౯ .

## పీఎం శ్రీ పనులు సకాలంలో పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పీఎం శ్రీ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదుపు కలెక్టర్ బిఎస్ లతా అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో పీఎం శ్రీ క్రింద ఎంపికైన 20 పాఠశాలకు సంబంధించి మంజూరైన నిధులు ఆయా పనులకు ఖర్చు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని హెచ్ఎం లను ఆదేశించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్లో జరిగిన పీఎం శ్రీ క్రింద ఎంపికైన 20 పాఠశాల కు సంబంధించిన హెచ్ఎం లతో అదనపు కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత మాట్లాడుతూ ఎం శ్రీ క్రింద ఎంపికైన పాఠశాలకు మొదట మంజూరైన నిధులను ఆయా పనులకు సకాలంలో ఖర్చు చేసి పనులను నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు ఈ పనులు పూర్తి చేస్తే వెంటనే మరో విడత నిధులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల మంజూరైన పనులను తొందరగా పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాము డి టి ఓ సోఫియా సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భూభారతీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుభూభారతి జిల్లా అడిషనల్ కలెక్టరు రెవెన్యూ బి.ఎస్.లత శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా భూ భారతి ఆపరేటర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూభూ భారతి ద్వారా భూ రికార్డుల సక్రమ నిర్వహణకి ప్రజలకు కలిగే లబ్ధిపై అధికారులకు అవగాహన కల్పించారు. ల్యాండ్ యూజ్ అప్డేట్స్, మార్పిడి, భూస్వామ్యం సంబంధిత వివరాల ఎంట్రీ వేగవంతం చేయాలని సూచించారు. స్లాట్ బుకింగ్ వ్యవస్థ ద్వారా సేవలు పారదర్శకంగా అందించాలని జోరుగా ఆదేశించారు. మండల స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. సిస్టమ్ లోపాలు, సాంకేతిక అడ్డంకులను వెంటనే సంబంధిత విభాగాలకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని వెల్లడించారు. స్లాట్ బుకింగ్ పై ప్రజల అవగాహన పెంచేందుకు సమాచారం ప్రచారం అవసరమని తెలిపారు. సిబ్బంది శిక్షణ, టెక్నికల్ సపోర్ట్, మానిటరింగ్ బలోపేతం చేయాలని ఆదేశించారు. పాలనా వ్యవస్థలో పారదర్శకత పెంపు ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని చెప్పారు. అధికారులు ప్రజాభ్యర్థనలను ఆలస్యం చేయకుండా సమయానికి పరిష్కరించాలని కోరారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన ద్వితీయ బహుమతి సాధించిన కడకుంట్ల అభయ్ రాజ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





గత ఐదు రోజులుగా ఈ నెల 19 నుంచి 23 వరకు సంగారెడ్డి జిల్లాలోని గాడియం పాఠశాలలో నిర్వహించిన దక్షిణ భారత జగిత్యాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రకటించిన ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ ఎంపీ రఘునందన్ రావు గారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి అభినందించారు.

## బీర్పూర్ మండల్ అడవుల్లో వన్యప్రాణుల గణన

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని ధర్మపురి అటవీ రేంజ్ పరిధిలోని బీర్పూర్ మండలం లోని గ్రామాలలో మంగేలా తాళ్లధర్మారం కండ్లపల్లి రంగసాగర్ బీట్ పరిధిలో జంతు గణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అటవీశాఖ అధికారులు తెలిపారుకేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ప్రతి నాలుగు ఏళ్లకోసారినిర్వహించే ఖిఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్2026ఖిలో భాగంగా అటవీశాఖ అధికారులు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ నెల 20న ప్రారంభమైన ఈ సర్వే 25వ తేదీ వరకు కొనసాగనుందని ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎఫ్ఆర్ఓ శ్రీనాథ్ మాట్లాడుతూ.. వన్యప్రాణుల గణనను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయపద్ధతిలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారని పేర్కొన్నారు. 2 కిలోమీటర్ల మేర లైన్ సర్వే చేస్తూ సమాచారాన్ని సేకరిస్తున్నారు. జంతువుల ఉనికిని గుర్తించేందుకు 5 కిలోమీటర్ల మేర ఈ సర్వే నిర్వహిస్తున్నామని జంతువుల పాదముద్రలు, విసర్జితాలు, శరీర వెంట్రుకలు, చెట్లపై గోర్ల గీతలు, నేలపై పొర్లాడిన గుర్తులను సేకరిస్తున్నామని. ఇలా సేకరించిన వివరాలు జియోట్యాగింగ్ చేస్తూ, తక్షణమే కేంద్ర ప్రభుత్వం సూచించిన ఖిఎం స్ట్రైప్స్ ఎకలాజికల్ఖి మొబైల్ యాప్?లో నమోదు చేస్తున్నాట్టు తెలిపారు. ఈ గణన/సర్వే కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది అర్ ప్రకాష , ఎఫ్ ఎస్ ఓ గంగారం, బీట్ ఆఫీసర్ నవీన్ మరియు కిరణ్, బాపూరావు బేస్ క్యాంప్ అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షర పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



.చిన్నారులకు వేద పండితులచే సామూహిక అక్షరాభ్యాసం

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో కోల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో ని సరస్వతి మాత విగ్రహానికి పూలమాల లతో అలంకరించి వేద పండితులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ వసంత పంచమి వేడుక చదువుల తల్లి సరస్వతి ఆశీర్వాదానికి వేదిక అనీ చదువుల తల్లి సరస్వతి ఆశీర్వాచనాలు విద్యార్థులందరికీ ఉండాలని ఉన్నతంగా ఎదగడానికి మంచి జ్ఞానాన్ని పొందడానికి మంచి నడవడిక తో నడుచుకొని మంచిగా చదువుకోవాలని తెలిపారు. నిత్యం సరస్వతి మాత స్మరించుకొని చదువుకోవడం ద్వారా జ్ఞానం పెంపొందుతుందని సరస్వతి మాత కొలువై ఉన్న పాఠశాల గా అక్షర ఉన్నత పాఠశాల చదువుల తల్లికి నిలయంగా నిలుస్తుందని అక్షర పాఠశాలలో చదువుకునే విద్యార్థులందరికీ ఆ సరస్వతి మాత ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. వసంత పంచమి నిత్యం విద్యార్థుల జీవితాలలో వెలుగుల నింపే వేడుక అని ఒక పండుగ వాతావరణం లో పాఠశాలలో సరస్వతి మాత వసంత పంచమి వేడుకలను జరుపుకున్నమని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వేద పండితులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించి పండ్లు ప్రసాదాలను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అరగుండాల చెక్ డ్యామ్ మెయిన్ కెనాల్ పనులు పూర్తి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపుతూ పాలాభిషేకం చేసిన రైతులు.

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం చిత్రవేణి గూడెం గ్రామ రైతులు పంట పొలాలకు నీటి సమస్య ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్ళాగా వెంటనే స్పందించి నిధులను మంజూరు చేసి కెనాల్ పూడిక తీత పనులను పూర్తి చేయించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో ఆరగుండాల చెక్ డ్యామ్ నుండి చిత్రవేణి గూడెం మెయిన్ కెనాల్ పూడిక తీయించుటకు కృషిచేసిన చిత్రవేని గూడెం గ్రామ సర్పంచ్ మారుతి, మరియు తాళ్ళ ధర్మారం గ్రామ సర్పంచ్ చల్ల వినోద లక్ష ్మణ్ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మరియు మంత్రివర్యులు లక్ష ్మణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్రవేణి గూడెం , తాళ్ల ధర్మారం గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు , రైతులు గ్రామ ప్రజల తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపుతు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్రవేని గూడెం సర్పంచ్ చిక్రం మారుతి ఉప సర్పంచ్ కుడుమేత గంగారం వార్డ్ మెంబర్లు కొమురం గణేష్ నాగేష్ సీడం చిన్ను తాళ్ల ధర్మారం సర్పంచ్ వల్ల వినోద లక్ష ్మణ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలుపాటించాలి....

## డి టీ సీ శ్రీకాంత్ చక్రవర్తి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

జిల్లా రవాణాశాఖ డి.టి.సి పి.పురుషోత్తం గారి ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా 23 వ రోజు కొనసాగింది. జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీకాంత్ చక్ర వర్తి ఆధ్వర్యం లో కరీం నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ట్రక్ టెర్మినల్ వద్ద హెవీ వెహికల్ డ్రైవర్ల కు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి మాట్లాడుతూ డ్రైవర్లందరూ తమ తమ వాహనాల కు సంబంధించిన ఆర్.సి, ట్యాక్స్, ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ధృవ పత్రాల తో



పాటు తమ డ్రైవింగ్ లైసెన్సుల ను వాహనాల ను నడిపేటప్పు డు తమ దగ్గరే ఉంచుకుని తనిఖీ అధికారులు అడిగినప్పుడు వాటిని చూపెట్టాలన్నారు. అలాగే మద్యం మత్తు లో వాహనాల ను నడపరాదనీ, అలసి పోయినప్పుడు ,నిద్ర మత్తు లో , సెల్ ఫోన్ మాట్లాడుతూ, పరిమితికి మించిన లోడ్ తో ,అననుకూల వాతావరణం ఉన్నప్పుడు గానీ వాహనాల ను నడిపితే ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ని, రోడ్డు సైన్స్ ని పాటిస్తూ భద్రత తో కూడిన ప్రయాణాల ను కొనసాగించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం లో అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషన్, సెక్రటరీ సాజిద్ తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కరీం నగర్ బస్ టెర్మినల్ లో మధ్యాహ్నం ఒంటి గంట కు జరిగిన అవగాహన కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి తో డి.యమ్.అండ్.హెచ్. ఓ డాక్టర్ వెంకట రమణ గారి తో కలిసి ఆర్.టి.సి బస్సుల లో అనివార్యం గా ఉండాల్సిన ఫస్ట్ ఎయుడ్ కిట్స్ ని తనిఖీ చేసి అన్ని బస్సుల లో తప్పనిసరిగా అవి ఉండేలా చూడాలని డి.యమ్ కు సూచించారు. ప్రమాదాల సమయం లో ఫస్ట్ ఎయిడ్ తో పాటు పి.పి.ఆర్ విధానాన్ని తిమ్మాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రణవ్ సోదాహరణం గా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం లో రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్, ఆర్.టి.సి డిపో 2 మేనేజర్, ఏ.టి.యమ్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, రవాణాశాఖ సిబ్బంది పాషా ,శ్రీని వాస్, డ్రైవర్ శ్రీనివాస్ ల తో పాటు ప్రయాణీకులు డ్రైవర్లు, కండక్టర్లూ పాల్గొన్నారు.

# వారసంత స్థలాన్ని మార్చాలంటు వాట్సప్ లో వినతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అంగడి, వారసంత స్థలాన్ని వేరే చోటుకు మార్చాలంటూ నాలుగవ నెంబర్ వార్డు సభ్యుడు నాగెల్లి హరీష్ సోషల్ మీడియా వాట్సప్ ద్వారా శుక్రవారం రోజున వివిధ గ్రూపుల్లో సభ్యులను కోరాడు. బస్టాండ్ వెనకాల చెరువు సమీపంలో వారసంతను ఏర్పాటు చేయాలని హరీష్ కోరుతున్నాడు ప్రస్తుతం గాంధీ విగ్రహ వీధి వద్ద ఉన్నటువంటి వారసంత ఇన్ని సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి ఆదాయానికి నోచుకోవడం లేదని, రోడ్డుకు చాలా దూరం లో ఉన్నదని అంటున్నాడు. ఇక్కడ నుంచి వెంటనే బస్టాండ్ వెనకాల చెరువు సమీపంలో ఎక్కువమంది ప్రజలకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి దీన్ని పరిగణలోకి తీసుకొని అక్కడి నుండి వారసంతను ఇక్కడికి మార్చాలని, బస్టాండ్ దగ్గర ఎక్కువ గ్రామాల ప్రజలు వినియోగించు కునే అవకాశం ఉంటుందని అంటున్నాడు. ఇక్కడ ఇప్పటికే బతుకమ్మ ఘాట్ కూడా ఏర్పాటు చేశారని వారసంతకు కూడా అనుకూలంగా ఉంటుందని వారు అంటున్నారు. కావున ఇక్కడ అంగడి వారసంత ఏర్పాటుపై అధికారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, చిగురుమామిడి గ్రామ ప్రజలు, మండల ప్రజలు, విద్యావంతులు, మేధావులు ఆలోచించాలని సోషల్ మీడియా వాట్సాప్ ద్వారా కోరుతున్నాడు. ప్రభుత్వంలో ఇదివరకే ఇక్కడికి అంగడి, వార సంత మార్చాలని నిధులు మంజూరైనప్పటికీ కూడా అప్పుడు ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని పట్టుబట్టి ఇక్కడ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న బతుకమ్మ ఘాట్ విగ్రహం కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం చేయడంలో టిఆర్ఎస్ అప్పటి నాయకులు నిరక్ష ్యంగా వ్యవహరించారనేది ప్రజల్లో నడుస్తున్నటువంటి చర్చ.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## -- ఎస్ఐ తిరుపతి

వీణవంక, ప్రభాత వార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వీణవంక ఎస్ఐ ఆవుల



తిరుపతి అన్నారు. శుక్రవారం వీణవంక కేరళ ఇంగ్లీష్ మీడియము పాఠశాలలో వార్షిక క్రీడలను ఏర్పాటు చేయగా, దీనికి ముఖ్య అతిథిగా ఎస్ఐ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాలుగు గోడల మధ్య విద్యాభోదనే కాకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు శారీరక దృఢత్వముతో, మానసిక ఉల్లాసం పెరుగుతుందని సూచించారు. అందుకని విద్యార్థులంతా క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండంట్ మనోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని 18 పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వీణవంక వాసవి క్లబ్ పిల్లలకు నోట్స్, పెన్నులు అందజేశారు.

# కమలాపూర్ సిఐ గా నూతన బాధ్యతలు స్వీకరించిన పి. నవీన్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న హరికృష్ణకు శుక్రవారం వీడ్కోలు తెలిపే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్థానంలో నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న పి. నవీన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కు స్వాగతం పలికారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హరికృష్ణకు, నవీన్‌కు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి తడుక శ్రీకాంత్, విష్ణుదాసు వంశీధర్ రావు, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, నల్లాని సురేష్, పల్లె సంతోష్, తక్కల్లపల్లి అశోక్ రావు, వార్డు మెంబర్లు మౌటం రమేష్, గంధసిరి బిక్షపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ టీచర్ మృతికి కాంగ్రెస్ నేతల సంతాపం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండపాక రాజు తండ్రి రిటైర్డ్ టీచర్ కొండపాక చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణుదాసు వంశీధరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండపాక మనీష్, పిల్లల రంజిత్, సంతోష్, శ్రీను, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ కనబరిచేందుకు తల్లిదండ్రులు దృష్టి సారించాలి

వీణవంక, ప్రభాత వార్త:

విద్యార్థులు ప్రతిభ కనబరిచేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల అధ్యాపకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25



నుండి పబ్లిక్ పరీక్షలున్నందున విద్యార్థులను టివి, సెల్ ఫోన్ లు వాడకుండా చూడాలని, దీంతో వారు చదువు పై శ్రద్ధ చూపడం మూలంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తల్లితండ్రులకు సూచనలు చేశారు. కాగా కళాశాల అభివృద్ధిలో భాగంగా ఇంటర్ బోర్డు సంచాలకులు ల్యాబ్ మెటీరియల్ కొరకు 50 వేలు, డిపాజిట్ విద్యాబోధనకు రెండు ఐఎఫ్‌బి ప్యానెల్స్, రెండు ఐడిపి ప్యానెల్స్ మంజూరీ చేయడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరం ఎక్కువ మంది ప్రవేశం పొందే విధంగా డిజిటల్ విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరాడు. ఇదిలా ఉండగా ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయిలో చేరినటువంటి ముషారఫ్ తండ్రి మహమ్మద్ ఖాదర్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు భాస్కర్, సుమలత, కల్పన, జైపాల్ రెడ్డి, రవీందర్, కరుణ, స్వప్న, శోభన్ బాబు తో పాటు కళా శాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా ముసబ్ అహ్మద్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ గా సయ్యద్ ముసబ్ అహ్మద్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంత కాలం కమిషనర్ గా పని చేసిన కే. సమ్మయ్య హైదరాబాద్ కు బదిలీ కాగా నల్గొండలో పని చేసే గ్రేడ్ - 1 కమిషనర్ హుజురాబాద్ కు బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం ఆయన పాత కమిషనర్ సమ్మయ్య నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్ కు మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు స్వాగతం పలికారు.



# విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా వైద్య అధికారుల బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నర్సింహా రెడ్డి తెలిపారు. దంత వైద్యులు బి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. పలువురు విద్యార్థులకు పచ్చగాట్లు, పాల పండ్లు ఉన్నాయని, విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఉంటే జిల్లా సివిల్ హాస్పిటల్ నందు సంప్రదిస్తే ఉచితంగా దంత వైద్యం అందిస్తామని అన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు కె. వివేకానంద చారి, తిరుమల, శివ కుమార్, ఐలయ్య, శ్రీనివాస్ రావు, అసిఫా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం....

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి.

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

అన్నివర్గాలకు చెందిన పేద విద్యార్థులందరికీ ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యాదవులపల్లిలోని ప్రభుత్వం 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో అన్నివర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నదని, అందులో భాగంగానే తొలి విడుతలో మానకొండూర్ నియోజకవర్గానికి మంజూరైన స్కూల్ ను యాదవులపల్లిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాలకు చెందిన సుమారు 3వేల మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతారన్నారు. 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడ చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీటిలో అడ్మినిస్ట్రేష్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్, స్టాఫ్ క్వార్టర్స్, లైబ్రరీ, క్రీడా ప్రాంగణం, బాలురు, బాలికల హాస్టల్ బ్లాకులు నిర్మిస్తారని, బోధన, బోధనేతర సిబ్బందికి కూడా నివాస సముదాయాలు ఇందులో ఉంటాయని, ఒక్కో భవంతి నిర్మాణానికి రూ. 135 కోట్లు , ఇతరత్రా అవసరాలు, పనుల కోసం అదనంగా రూ. 65కోట్లు వెరసి రూ. 200 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ స్కూళ్లలో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, క్రీడా సౌకర్యాలతో సమగ్ర అభివృద్ధిని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన చెప్పారు. అన్నివర్గాల విద్యార్థులకు ఒకేచోట నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని అందుబాటులోకి వస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు పేద విద్యార్థులకు వరంలాంటిదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పాలకులకు భిన్నంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థను ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో వసతుల లేని, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండేదని, ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతుల వంటి డిమాండ్లను గత ప్రభుత్వం తీర్చలేకపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నదని, అందులో భాగంగానే ఆరు పథకాలను ప్రభుత్వం అమలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యతోనే ఉన్నతి సాధించవచ్చని, విద్యార్థులు భవిష్యత్తు బంగారుమయం చేసుకునేందుకు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యతోనే ఉన్నతస్థానాలను అధిరోహించిన వారిలో ఏపీజే అబ్దుల్ కలాం వంటి వారెందరో ఉన్నారని, వారందరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రైతును రాజును చేయాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందకు సాగుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగానే 2 లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా వంటి పథకాలతో రైతులను ఆదుకుంటున్నదని చెప్పారు. అంతే కాకుండా రాయితీపై విత్తనాలు, ఎరువులతోపాటు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అందజేస్తున్నదన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో వివక్షతకు గురైన రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. విద్య, వైద్యం వంటి అనేక రంగాలు, వ్యవస్థలు విధ్వంసాలకు గురయ్యాయన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రైతులను సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడం సరికదా రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్ర గత పాలకులకే దక్కిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ, రైతు భరోసాతోపాటు పంటలకు మద్దతు ధర కల్పించిందని, అంతేకాకుండా 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎవరి పాలన బాగుందో ప్రజలు బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్థికపరమైన సమస్యలను చక్కదిద్దుకుంటూనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్నదని సత్తు మల్లేశం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీర్ ఏ. అసోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి, సహాయ వ్యవసా సంచాలకులు ఎన్. శ్రీధర్, తిమ్మాపూర్ తహశీల్దార్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ఎన్. ఆర్, మల్హోత్రా, మండల విద్యాధికారి వి. శ్రీనివాస్, మానకొండూర్ మండల విద్యాధికారి ఎం. మదుసూదనాచారి, తిమ్మాపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ ప్రస్కిల్లా, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్(తిమ్మాపూర్), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్యగౌడ్( శంకరపట్నం), ముస్కు ఉపేందర్ రెడ్డి(గన్నేరువరం), పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, బుధారపు శ్రీనివాస్, రాము, రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, ద్యావ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, తాళ్లపల్లి నరేష్, సురేష్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామిడి తిరుపతి, బండి మల్లేశం, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య , సింగిరెడ్డి జనార్ధన్ రెడ్డి, గొట్టె మధు, రవీందర్ రెడ్డి, అంజిరెడ్డి, తిరుపతి, రాజిరెడ్డితోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు హాజరయ్యారు. వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీవ్యవసాయశాఖ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు మంజూరైన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు అందజేశారు. ఆయా మండలాలకు చెందిన 36 మంది రైతులకు 33.35 లక్షల రూపాయల రాయితీతో ఈ యంత్రాలు, పనిముట్లను శుక్రవారం యాదవులపల్లి గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వాటిలో స్ట్రా బేలర్లు, కేజ్ వీల్స్, కల్టివేటర్లు, రొటోవేటర్లు, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ, మ్యాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జె. భాగ్యలక్ష్మి, ఏడీఏ శ్రీధర్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు కె. శ్రీనివాస్ రెడ్డి, జె. సురేందర్, జె. కిరణ్మయి, టెక్నికల్ ఏవో టి. రమ్యశ్రీతోపాటు రైతులు తదితరులు ఉన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ పత్రాల అందజేచేనేత కార్మికుల రుణమాఫీ పథకం కింద మానకొండూర్ మండలం ఊటూరు చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన 32 మంది నేత కార్మికులకు రుణమాఫీ పత్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. యాదవులపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక కార్యక్రమంలో చేనేత కార్మికులకు ఆ చెక్కులను అందజేశారు. 32 మంది నేత కార్మికులకు 20,19,500 రూపాయల మేరకు రుణ మాఫీ జరిగింది. ఈ రుణమాఫీ పత్రాల జారీ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ సహాయ సంచాలకుడు జి. రాఘవరావు, అభివృద్ధి అధికారి అజహర్ వాహబ్, ఊటూరు చేనేత సంఘం చైర్మన్ ఊషకోయిల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండల సర్పంచులకు సన్మానంతిమ్మాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. తిమ్మాపూర్ పంచాయతీ పరిధిలోని యాదవులపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సర్పంచులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, తిమ్మాపూర్ మండల ఎంపీడీవో మల్హోత్రా, మండల తహసీల్దార్



## కాకతీయలో ఘనంగా వసంత పంచమి

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ప్రాంగణంలో విద్య, విజ్ఞానం, కళలకు అధిష్టాన దేవత అయిన సరస్వతి దేవిని స్మరించుకుంటూ



వసంత పంచమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, మానసిక వికాసం, శుభఫలితాల కోసం ప్రత్యేకంగా సరస్వతి హోమం నిర్వహించబడిందనీ స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులకు విద్యాభ్యాసానికి తొలి అడుగు అయిన అక్షరాభ్యాస కార్యక్రమంను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను విద్యతో మేళవించి సమగ్ర విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## భగవతి, అర్విన్‌ట్రీలో వసంత పంచమి వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ భగవతి, అర్విన్ ట్రిలో స్కూల్స్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. వసంత పంచమి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని సరస్వతి పూజ, అక్షరాభ్యాస కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ రమణ రావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి స్వయంగా పాల్గొని పూజా విధానాలను నిర్వహించారు. 9వ, 10వ తరగతుల విద్యార్థులు ఈ పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కొత్తగా చేరిన చిన్నారులు చైర్మన్, కరస్పాండెంట్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్గనిర్దేశం చేశారు.

## కొండాపూర్ లో ఉచిత హెల్త్ క్యాంపు విజయవంతం

### సర్పంచ్ మార్క రాజ్ కుమార్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సర్పంచ్ మార్క రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ మాట్లాడుతూ, మన గ్రామ గాంధీ చౌరస్తా లో ఇటువంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆరోగ్యమే అసలైన సంపదని పేర్కొన్నారు. ప్రభుత్వం, గ్రామ పాలకులు కలిసి ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా సుమారు 200 మంది గ్రామస్తులు ఉచిత వైద్య పరీక్షలు, వైద్య సలహాలు పొందడం ఆనందదాయకమని నిర్వాహకులు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉల్లంపల్లి సర్పంచ్ అలువాల శంకర్, మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, బుర్ర తిరుపతి, శనిగరం రాజయ్య, సునీల్, నూర్ మొహమ్మద్, వార్డ్ మెంబర్లు కనగండ్ల శ్రీనివాస్, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంతో పాటు సనుగుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, మర్రిగడ్డలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు, సను గుల పాఠశాలలో సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనిషా శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదంతో నేతాజీ యువతను ఉద్యమంలోకి నడిపించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, దారం హన్మంతరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం శుక్రవారం క్రీడా దుస్తులను పాలకవర్గ సభ్యుల తో కలిసి పంపిణీ చేశారు, పాలకవర్గ సభ్యులు సొంత ఖర్చులతో డ్రెస్ లను కొనుగోలు చేసి పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయురాలు రజిత, ఉపసర్పంచ్ మూలె మహేందర్, వార్డు సభ్యులు గుంటుక అనిల్, న్యాత రాజవ్వ రాజయ్య, గంగిపెల్లి రేణుకరాజయ్య, బొజ్జ దేవయ్య, చిర్రం గంగజల అజయ్, డప్పుల శ్రీకాంత్, కట్కూరి వినయ్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ముందుకు సాగాలి



**చందుర్తి, జనవరి 23: ప్రభాతవార్త** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చందుర్తి ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కళాశాలలో మెగా పేరెంట్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ పలువురు విద్యార్థులకు సూచనలు చేశారు. రానున్న పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని పేర్కొన్నారు. చక్కటి ప్రణాళికలతో ముందుకెళ్తే ఉన్నత లక్ష్యాలను చేరవచ్చని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదిలో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాసులు, మార్కుల వివరాలను వెల్లడించారు. తల్లిదండ్రులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేలా తోడ్పాటును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల సర్పంచ్‌లకు ప్రధాని చిత్రపటం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామ సర్పంచి నరాగుల వాణి గంగస్వామి చందుర్తి మం డలం లోని అన్ని గ్రామాల సర్పంచ్ ల కు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని శుక్రవారం అంద జేశారు, ప్రపంచ చిత్రప టంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడమే కాకుండా గ్రామీణ స్థాయిలో అభివృద్ధికి పట్టం కడుతూ సర్పంచ్ లకు నేరుగా నిధులు అందాలని ఉద్దేశంతో గ్రామపంచాయతీలకు నేరుగా ఆర్థిక సంఘం నిధులు కేటాయించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్న నేపథ్యంలో నరేంద్ర మోడీ ఫోటో ను మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పెట్టాలని ఉద్దేశంతో ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్ కు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు. చందుర్తి మండలం లోని గ్రామపంచాయతీలకే పరిమితం కాకుండా దేశంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయంలో ప్రధాని ఫోటోను పెట్టాలని సర్పంచ్ వాణి గంగస్వామి పిలుపునిచ్చారు.

## శభాష్.. పాలకవర్గం

శ్రమదానంతో రోడ్డుకు మరమ్మతులు

తారు రోడ్డు గుంతలు పూడ్చిన వైనం

హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** తారు రోడ్ అంతా గుంతల మయం కావడంతో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి పాలకవర్గం స్పందించింది. రోడ్ పై ఏర్పడిన గుంతలను పూడ్చి, శభాష్.. పాలకవర్గమని మండలంలోని సుద్దాల గ్రామపంచాయతీకి దక్కింది. సుద్దాల నుండి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో కొంతకాలంగా ఆ గుంతల్లో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు గమనించిన పాలకవర్గం శుక్రవారం మారుపాక వరకు గుంతలలో కాంక్రీట్, సిమెంట్ వేసి వరకు పూడ్చివేశారు. రోడ్డు వెంట వచ్చే వాహనదారులు వీరు చేసిన శ్రమదానం చూసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంటేలి నాగరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిత్యం ముందుంటామన్నారు. వార్డు సభ్యులు బుర్ర రమేష్, కనక సిద్ధిరాములు, విజయ్, బాబు, వంశీ, నాయకులు మహేష్, భూమేష్ గౌడ్, ఉప్పల గంగయ్య, సుంకరిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ అప్పాల నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకొని, ఉపాధి పొందాలని ఆయన సూచించారు. ఇక్కడ ఉపసర్పంచ్ కీర్తన ,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 3, ఎఎల్‌పి ఏరియాల స్ట్రక్చర్ మీటింగ్

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లోని కార్మికుల సమస్యలపై జిఎం కార్యాలయంలో స్ట్రక్చర్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయా ఏరియాల్లోని సమస్యలపై ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ జిఎం కొలిపాక నాగేశ్వర రావుల దష్టికి గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు తీసుకు వచ్చారు. స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, విజయ రాఘవ, ఏరియా ఇంజనీర్ వివి. సుధాకర్ రెడ్డి, ఎసఓటూజిఎం ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్, జె.రాజశేఖర్, ఐఇడి డిజిఎం బిటి.మురళీ కృష్ణ, సివిల్ డిజిఎం బి.రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు రవిచరణ్, సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ జవాన్ బానోత్ సరితను సన్మానించిన సర్పంచ్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం బడితండా గ్రామానికి చెందిన బానోత్ సరిత సరిహద్దు భద్రతా దళం(బిఎస్ఎఫ్) జవాన్గా ఎంపిక కావడంతో గ్రామపంచాయతీ సర్పంచ్, నాయకులు శుక్రవారం సరితను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బానోత్ సరిత సాధించివిజయం గిరిజనులకు, గిరిజన యువతులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గిరిజనతండాకు చెందిన యువతి బానోత్ సరిత దేశసేవలో అడుగుపెట్టడం గర్వించదగ్గివిషయమన్నారు. ఆమే సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ రాందాస్ నాయక్ , వీడీసీ చైర్మన్ మధన్, ఉపసర్పంచ్లు సరోజ వినోద్, తిరుపతినాయక్, నాయకులు లోక, తిరుపతి, అంబర్సింగ్, హరిదాస్, గజన్, లింబ, రాంచందర్, ధూప, ఇందల్లతో పాటుగ్రామస్తులు పాల్గొన్నారు.

## పరామర్శ

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 2లో విధులు నిర్వహిస్తున్న కన్న కిషన్ కుమార్ తల్లి గర్రెపల్లి మాజీ సర్పంచ్ కన్నా ఈశ్వరమ్మ ఇటీవల మతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం ఐఎన్‌టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి పరామర్శించారు. మతురాలు ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎల్లంకి రామారావు, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్, వెంకటేశం పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన

ఎస్సై దీకొండ రమేష్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శానగొండ గ్రామ శివారులోని ఇటుక బట్టి ప్రాంతంలో ఎస్సై దీకొండ రమేష్ రోడ్డు భద్రత పై అవగహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి, రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయరాదని, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ గా వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తాయని, ట్రాఫిక్ కి సంబంధించిన నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డుకు అడ్డంగా అటు ఇటు కాకుండా పార్కింగ్ ఏరియాలో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని, ఎప్పుడైనా రోడ్డు ప్రమాదం జరుగుతే డయల్ 112 కాల్ చేసి రోడ్డు ప్రమాదం సంబంధించిన సమాచారం ఇవ్వాలి, సిగ్నల్ జంప్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు వీలందనైనంత త్వరగా తరలించాలి అని సూచించారు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనలు గూర్చి ప్రతిజ్ఞ చేయించినారు అలాగే రోడ్డు భద్రత కు సంబంధించిన పోస్టర్లను ను గ్రామస్తులకు అందించారు ఈ కార్యక్రమంలో ఇటుక బట్టి యజమాని గుంటి సదయ్య ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# హైకోర్టుకు చేరిన రామగుండం కార్పొరేషన్ ఎన్నికల పంచాయితీ వార్డుల విభజనపై హైకోర్టు కీలక ఆదేశాలు

### 7 రోజుల్లో అభ్యంతరాలపై నిర్ణయం తీసుకోవాలి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల విభజన వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. శాస్త్రీయ డేటా, సమగ్ర విశ్లేషణ లేకుండానే 50 వార్డుల నుంచి 60 వార్డులుగా విభజించారంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది.ఈ మేరకు గోదావరిఖని చెందిన మేకల శ్రీధర్ యాదవ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెం.1991/2026పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. గౌరవ న్యాయమూర్తి బి. విజయసేన్ రెడ్డి ఈ కేసును విచారించారు.పిటిషనర్ తరఫున న్యాయవాది స్మితా పరిమళ పరిగి వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీపీ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ తరఫున న్యాయవాది పీ. సుధాకర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తరఫున పుట్ట కృష్ణారెడ్డి వాదనలు వినిపించారు.

### 7 రోజుల్లో అభ్యంతరాల పరిశీలన

వాదనలు విన్న అనంతరం హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను గతంలో ఉన్న 50 వార్డుల నుంచి 60 వార్డులుగా విభజించడంలో పలు వ్యత్యాసాలు ఉన్నాయని పిటిషనర్ చేసిన ఆరోపణలపై స్పందించింది.ఈ నేపథ్యంలో, పిటిషనర్ జనవరి 6న ఇచ్చిన ప్రతినిధ్యాన్ని పరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. వార్డుల విభజనలో ఉన్న లోపాలు, వ్యత్యాసాలపై పిటిషనర్‌కు వ్యక్తిగతంగా వాదనలు వినిపించే అవకాశం కల్పించి, చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించింది.ఈ ప్రక్రియను కోర్టు ఉత్తర్వుల ప్రతిని అందుకున్న తేదీ నుంచి ఏడు రోజుల్లో పూర్తిచేయాలని స్పష్టం చేసింది.

### ఎన్నికలపై స్పష్టత లేదు

మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ప్రస్తుతం ఎలాంటి తుది ఆదేశాలు ఇవ్వలేదని కోర్టు స్పష్టం చేసింది. అయితే వార్డుల విభజన, ఓటర్ల జాబితాపై తలెత్తిన వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.ఈ కేసును తదుపరి విచారణకు ఫిబ్రవరి 12 కు వాయిదా వేసింది.రామగుండం కార్పొరేషన్ రాజకీయ వర్గాల్లో ఈ తీర్పు చర్చనీయాంశంగా మారింది. వార్డుల పునర్విభజనపై కోర్టు ఆదేశాలు మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మీరు మొదటి గురువులు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు, గోదావరిఖనిలో శుక్రవారం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ అధ్యక్షత వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. "మీరు మీ పిల్లలకు మొదటి గురువులు. మీ ప్రోత్సాహం, మీ శ్రద్ధ, మీరు నేర్పే విలువలే వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు" అని పేర్కొన్నారు. పిల్లలు కళాశాలలో గడిపే ప్రతి రోజు అనుభవాల గురించి ఇంట్లో మాట్లాడాలని, వారి పుస్తకాలు, హోంవర్క్‌పై ఆసక్తి చూపాలని సూచించారు. ఇతరులతో పోల్చకుండా పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మరో ప్రత్యేక ఆకర్షణగా, ఈ కళాశాలలో చదివి ప్రస్తుతం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి సన్మానించారు. వారి విజయ గాథలు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్రేరణగా నిలిచాయి. "కష్టపడి చదివితే ప్రభుత్వ కళాశాల నుంచే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు" అనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా బలంగా వినిపించింది.ఈ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు



# గాయత్రిలో ఘనంగా వసంత పంచమి

### భక్తిశ్రద్ధలతో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు
### పలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానితన్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవికి ప్రవీణ్ శర్మ పూజలు నిర్వహించారు. విద్య, జ్ఞానం, కళలకు అధిష్టాన దేవత అయిన సరస్వతి దేవి ఆశీస్సులు విద్యార్థులపై ఉండాలనే పాఠశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు రజనీ దేవీ వేడుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రైమరీ యూజీ విద్యార్థులు, ఉత్సాహంతో భక్తి నత్యాలు ప్రదర్శించగా, 8వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ శాస్త్రీయ నత్యం ప్రేక్షకుల ప్రశంసలను పొందింది. ఈ సందర్భంగా సరస్వతి మాత గుడిలో పూజారి చేత తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

# సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే అరైవ్ అలైవ్ ప్రధాన ఉద్దేశ్యం

### గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ప్రతీ వ్యక్తి



సురక్షి తంగా గమ్యస్థానానికి చేరుకోవడమే అరైవ్ అలైవ్ ప్రధాన ఉద్దేశ్యమని గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలో సిఐ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్, అనూష, మనోహర్‌లు విస్తత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తిలక్ నగర్, రమేష్ నగర్, టాక్సీ అడ్డా, డిసిఎం అడ్డా, రద్దీ ప్రదేశాలలో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్!! ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చని అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రతి వాహనదారుడి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో సంబంధిత పోలీస్ అధికారులు, వాహనదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల పట్టణ విద్యానగర్ కి చెందిన వాటర్ సప్లై మున్సిపల్ కార్మికుడు దుర్గా కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని,అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చరుచుక్క నవీన్ ప్రభాత్ సింగ్ ఠాగూర్ జంగిలి శశి శరత్ రావు ములసపు మహేష్ గాదె కార్తీక్ సిరికొండ శంకర్ జంగిలి అనిల్ కొండ్ర శ్రీనివాస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# రూల్స్ ఒకరికి.. రామగుండానికి మరోలా..?

### ఎన్నికల వేళ 'అధికార అండ'పై అనుమానాల నీడ




**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ చుట్టూ రాజకీయ వేడి రోజురోజుకూ పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలకు స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, రామగుండం కార్పొరేషన్ ఇంచార్జీ కమిషనర్ విషయంలో మాత్రం వేరే రూల్స్ అమలవుతున్నాయా? అనే ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి విధేయంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల మధ్య, ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ 'ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ' అధ్యక్షులు మద్దెల దినేష్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు.ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా 2023 జూలై 22న బాధ్యతలు చేపట్టిన ఈ అధికారిణి, అదే ఏడాది నవంబర్ 30న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం అసెంబ్లీ నియోజవర్గ రిటర్నింగ్ అధికారిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆ ఎన్నికల సమయంలో సుమారు 200కు పైగా పోలింగ్ బూత్‌ల వద్ద అధికారులు, ఓటర్ల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కాంట్రాక్టు సదుపాయాల్లో నిధుల అవకతవకలు జరిగాయనే ఆరోపణలు అప్పట్లోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అదే విధంగా, 18వ లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఈ అధికారిణి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారని, అప్పుడూ అధికారులు-ఓటర్ల సౌకర్యాల పేరుతో కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి లెక్కలు తేలకపోవడం, ఇప్పటికీ చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయని మద్దెల దినేష్ పేర్కొన్నారు.ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అదనపు కలెక్టర్‌గా, రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్‌గా కొనసాగుతూ అధికార పార్టీ బలంతోనే వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నాయకురాలిలా చెలామణి అవుతూ, తన వ్యవహారశైలిని మార్చుకోకుండా ముందుకు సాగుతున్నారని విమర్శించారు.రామగుండం కార్పొరేషన్‌కు గతంలో పనిచేసిన కమిషనర్లపై అనేక రకాల ఒత్తిడులు తెచ్చి, వారు ట్రాన్స్ఫర్లు పెట్టుకుని వెళ్లేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించారన్న ఆరోపణలు కూడా చేశారు. ఈ క్రమంలోనే 2024 సెప్టెంబర్‌లో ఇంచార్జీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు.ఇంచార్జీ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజా సమస్యలను పక్కనబెట్టి, అధికార పార్టీ కాంగ్రెస్, వారి నాయకులు, స్థానిక ఎమ్మెల్యేకు మాత్రమే అనుకూలంగా పనిచేస్తున్నారని, కార్పొరేషన్‌లో అనధికారిక కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా వ్యవహరిస్తున్నారనే తీవ్ర విమర్శలు చేశారు. నగర పాలక సంస్థలో పనిచేసే సిబ్బంది, కార్మికులను కావాలనే మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపించాయి.ముందున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ అధికారిణి ఇంకా ఇంచార్జీ కమిషనర్‌గా కొనసాగితే, అధికారాన్ని పూర్తిగా ఉపయోగించి అధికార పార్టీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారనే అనుమానాలు బలపడుతున్నాయని తెలిపారు. ఇప్పటికే రామగుండం కార్పొరేషన్‌లో డివిజన్ల సంఖ్యను 50 నుంచి 60కి పెంచిన ప్రక్రియలో, డివిజన్ల పునర్విభజనను కూడా అధికార పార్టీ నేతలు చెప్పినట్లుగానే చేశారన్న ఆరోపణలు చేశారు.అదే విధంగా ముసాయిదా, ఫైనల్ ఓటర్ లిస్టులు తప్పుల తడకగా ఉండటం, డివిజన్లలో ప్రత్యక్షంగా పర్యటించకుండా కేవలం కార్యాలయంలో కూర్చొని అధికార పార్టీ సూచనల మేరకు వ్యవహరించారన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ అధికార పార్టీ అండదండలతోనే ఇంకా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా, ఇంచార్జీ కమిషనర్‌గా కొనసాగడం పెద్దపల్లి జిల్లాకే ప్రమాదంగా మారే పరిస్థితి ఉందని ఆయన హెచ్చరించారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి, పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా, రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్‌గా కొనసాగుతున్న అధికారిణిని వెంటనే బదిలీ చేయాలని, అలా చేస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించగలమని మద్దెల దినేష్ తన లేఖ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎన్నికల వేళ అధికార వ్యవస్థపై నమ్మకం నిలబెట్టాలంటే.. రూల్స్ అందరికీ ఒకేలా అమలవ్వాలన్నదే రామగుండం ప్రజల ఆకాంక్ష.